

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 107 | కర్నూలు | ఆదివారం 11 మే 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే

- అందుకు దీటుగా బదులిచ్చేందుకు సిద్ధం
- పాక్‌ను హెచ్చరించిన భారత ప్రభుత్వం
- పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి ఆమోదం
- ప్రధాని సమక్షంలో త్రివిధ దళాల సమావేశంలో నిర్ణయం
- గత రెండు రోజుల పరిణామాలపై సుదీర్ఘంగా చర్చ
- ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసిన ఆర్మీ
- సంధి ప్రేలానలను నమ్మొద్దంటున్న నిపుణులు



న్యూఢిల్లీ,మే10(శ్రీచక్ర) : పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు మించి ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గతా భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత భీకరంగా ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది. భారత్-పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ కీలక పరిణామం చోటు-చేసుకుంది. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. విమానాశ్రయాలు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాయాది ఈ చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే గత రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ చేసిన డ్రోన్ల దాడులను భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంది. ఆ దాడులకు ప్రతిస్పందనగా భారత ఆర్మీ ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లపై ఎటాక్ చేసి ధ్వంసం చేసింది. దానికి సంబంధించిన వీడియోను ఇండియన్ ఆర్మీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. భారత సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల నుంచి గతంలో భారత పౌరులు, భద్రతా దళాలపై దాడులకు ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడి నుంచి దాడులు కూడా చేశారు. భారత సైన్యం సత్వరమే స్పందించి ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. ఇప్పుడు లాంచ్‌ప్యాడ్‌ను ధ్వంసం చేయడంతో వారి మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలకు భారీ దెబ్బ తగిలిందని పోస్టులో భారత ఆర్మీ తెలిపింది.

# జాతీయరక్షణ నిధికి ఒక నెల జీతం విరాళం

## స్పీకర్ అయ్యన్నపాత్రుడుప్రకటన



అమరావతి,మే10(శ్రీచక్ర) దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల వేతనం (రూ.2,17,000) జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు- ఎపి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఉగ్రవాద నిర్మూలనలో భారత సాయుధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తున్నాయని అన్నారు. భారతదేశం సాయుధ దళాలు చేస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో గర్వాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు సంఘీభావం తెలిపారు. తన నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చినట్లు- స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఈ మేరకు తన నెల జీతం రూ.2,17,000లను ఆన్ లైన్ ద్వారా జాతీయ రక్షణ నిధికి ట్రాన్స్‌ఫర్ చేసినట్లు-.. రిసిప్ట్‌ను కూడా ఆయన విడుదల చేశారు.

# ఎపిలో కొత్త విమాన సర్వీసులను ప్రారంభిస్తున్నాం: రామ్మోహన్ నాయుడు



అమరావతి:(శ్రీచక్ర) 'కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్' కలను ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేర్చేందుకు కొత్త విమాన సర్వీసులను ప్రారంభిస్తున్నామని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..విజయవాడ నుంచి బెంగళూరుకు జూన్ 2 నుంచి ఎయిరిండియా ఎక్స్ ప్రెస్ విమానాలు నడుస్తాయని, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం నుంచి బెంగళూరుకు సులువుగా చేరుకోవచ్చునని, ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. విమాన సర్వీసులు జూన్ 13 నుండి ప్రారంభమవు తాయని.. ఈ విమానాలు వారానికి నాలుగురోజులు నడుస్తాయని అన్నారు. యూఏఈ, ఇతర దేశాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ వేళ చంద్రబాబు అనూహ్య నిర్ణయం



అమరావతి(శ్రీచక్ర) : ఆపరేషన్ సింధూరతో దేశ వ్యాప్తంగా పరిస్థితులు ఒక్క సారిగా మారిపోయాయి. ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సక్సెస్ అయింది. భారత్ నిర్ణయానికి పార్టీలకు అతీతంగా అందరూ మద్దతుగా నిలిచారు. ఆ తరువాత సరిహద్దు రాష్ట్రాల్లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతు న్నాయి. డ్రోన్లతో, మిసైల్లతో భారత్ లోని పలు నగరాల పైన దాడికి పాక్ చేస్తున్న ప్రయత్నాలను భారత్ సమర్థవంతంగా తిప్పి కొడుతోంది. ఇదే సమయంలో ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం దిశగా మంత్రాంగం చేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ తో సరిహద్దుల్లో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇండియన్ ఆర్మీకి ప్రజలంతా మద్దతుగా నిలుస్తున్నారు. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ తొలి మహానాడుకు సిద్దమైంది. వ్యూహాత్మకంగా కడపలో ఈ సారి మహా నాడు నిర్వహణకు ఎంపిక చేసారు. ఈ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 27,28,29 తేదీల్లో నిర్వహణకు నిర్ణయించారు. కాగా, ఇప్పుడు దేశం మొత్తం యుద్ధ వాతావరణంలో ఉన్న ఈ సమయంలో పార్టీ మహానాడు ఘనంగా నిర్వహించటం సరి కాదనే అభిప్రాయం టీడీపీ సీనియర్ల నుంచి వినిపిస్తోంది. దీంతో, మహానాడు పై పార్టీ పునరాలోచనలో పడింది. మహానాడుతో పాటుగా పార్టీలో పదవులు.. ప్రక్షాళన దిశగా తీసుకునే నిర్ణయాల పై చర్చించేందుకు పార్టీ పొలిట్ బ్యూరో సమావేశానికి చంద్రబాబు నిర్ణయించారు. ఈ నెల 14న టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం జరగనుంది. ఈ భేటీలో మహానాడు నిర్వహణ పైన తుది నిర్ణయం తీసుకోనున్నారు. మహానాడుకు ఇంకా సమయం ఉండటంతో ఈ లోగా పరిస్థితుల్లో మార్పు వస్తే యథాతథంగానే నిర్వహించాలనే ఆలోచన చేస్తున్నారు. పరిస్థితుల్లో మార్పు లేకుంటే వాయిదా వేయటం లేదా ఒక రోజుకే పరిమితం చేయాలనే ప్రతిపాదన పైన పొలిట్ బ్యూరోలో చర్చించి తుది నిర్ణయం తీసు కునే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా పార్టీ పదవుల విషయం లోనూ చంద్రబాబు అనూహ్య నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. యువత - సీనియర్ల కాంబినేషన్ తో పార్టీ నాయకత్వం నిర్వహించేలా టీంకు తుది రూపు ఇవ్వనున్నారు.

# బెంగుళూరు చేరుకున్న వీరజవాన్ భౌతికకాయం

- నివాళి అర్పించిన మంత్రి సవిత
- ఊరేగింపేగా స్వగ్రామానికి చేరిక
- నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- హాజరవుతున్న మంత్రులు పవన్, అనిత, లోకేశ్
- ఒక నెల జీతం సాయంగా ప్రకటించిన బాలయ్య

శ్రీసత్యసాయి,మే10(శ్రీచక్ర) ): ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ భౌతిక కాయం బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. సాయంత్రం జవాన్ స్వస్థలం గోరంట్ల మండలం కల్లితండాకు పార్థీవదేహం చేరుకోనుంది. బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో మురళీ నాయక్ భౌతికకాయానికి మంత్రి సవిత నివాళులర్పించారు. విమానాశ్రయం నుంచి జవాన్ భౌతికకాయాన్ని స్వయంగా మంత్రి సవితతో పాటు-, సత్యసాయి జిల్లా అధికారులు స్వగ్రామానికి తీసుకువస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కొడికొండ చెక్‌పోస్టు నుంచి జవాన్ భౌతికకాయాన్ని భారీ ర్యాలీతో స్వగ్రామం వరకు తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున స్థానికులు తరలివస్తున్నారు. జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామం కల్లితండాలో జరుగనున్నాయి. జవాన్ అంత్యక్రియలకు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత , మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. గుమ్మయ్యగారిపల్లి నుంచి భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. పాక్ జరిపిన కాల్పుల్లో మరణించిన నేపథ్యంలో అధికారిక, సైనిక లాంఛనాలతో జరిగే అంత్యక్రియలకు డిప్యూటీ- సీఎం, మంత్రులు లోకేష్, అనిత హాజరుకానున్నారు. ముందుగా మురళీ నాయక్ భౌతికకాయానికి నివాళి అర్పించి, కుటు-ంబసభ్యులను పరామర్శించిన అనంతరం అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. డిప్యూటీ- సీఎం, మంత్రుల రాక నేపథ్యంలో కల్లితండాలో యుద్ధ ప్రాతిపదికన అంత్యక్రియలకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారు. అలాగే అంత్యక్రియల్లో కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, వీఐపీలు పాల్గొననున్నారు. వీఐపీల రాకతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు- చేస్తున్నారు. వీర జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు దేవినేని ధర్మతేజ పరామర్శించారు. ఈ సందర్భంగా జవాన్ తల్లిదండ్రులకు ఒక నెల వేతనం ఆర్థిక సాయం చెక్‌ను ధర్మతేజ అందజేశారు. మురళీ నాయక్ కుటు-ంబానికి అన్ని విధాలా అండగా ఉంటామంటూ కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. అలాగే మురళీనాయక్ కుటు-ంబాన్ని మహారాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ పరామర్శించారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే వీడియో కాల్ ద్వారా మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. వీర జవాన్ విగ్రహాన్ని మురళి నాయక్ జన్మస్థలమైన ముంబైలో ఏర్పాటు- చేస్తామని ఈ సందర్భంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.మరోవైపు ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ అసువులు బాసిన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అండగా నిలిచారు. జవాన్ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఒక నెల జీతాన్ని మురళీనాయక్ కుటుంబానికి ఇస్తున్నట్లు- ప్రకటించారు. ఈనెల 12న మురళీ నాయక్ స్వగ్రామానికి ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి.. ఆపై బాలయ్య ప్రకటించిన నగదును వారికి అందిజేయనున్నారు.

# దెబ్బకు దిమ్మతిరిగిన పాక్

- నడ్డివిరిగి నిలబడలేని దుస్థితి
- ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత్ హెచ్చరిక
- భారత్ హెచ్చరికలతో బెంబేలెత్తిన పాక్ పాలకులు
- కాల్పుల విరమణకు అమెరికాతో మధ్యవర్తిత్వం
- భారత్ దెబ్బకు పాక్ ఎయిర్ బేస్‌లన్నీ ధ్వంసం
- యుద్ధం చేయడానికి సత్తా..సత్తువ లేకుండా చేసిన భారత్
- చేసేది లేక కాళ్లబేరానికి వచ్చిన పాక్ పాలకులు
- పరిమిత దాడులతో సైనికి శక్తిని చాటిన భారత్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విజ్ఞప్తిని అంగీకరించిన భారత్
- ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం

న్యూఢిల్లీ,మే10(శ్రీచక్ర) : దెబ్బకు దిమ్మ తిరిగింది. నడ్డి విరిగి..నడవలేని పరిస్థితుల్లో పాకిస్తాప్ కాళ్లబేరానికి వచ్చింది. నేరుగా భారత్ కాళ్లనే పట్టుకున్నా...కాదనడంతో అమెరికాను ఆశ్రయించింది. చైనా అద్యక్షుడు జిన్‌పింగ్‌తో చెప్పించింది.ఐదు రోజుల్లోనే పాక్ ఇక ముందుకు అడుగు వేయలేని దుస్థితికి చేరింది. భారత రక్షణ దళాల దెబ్బకు పాక్ కోలుకోలేని దెబ్బతింది. ఇక యుద్ధంకాదుకదా...భారత సైన్యం ముందు నిలబడలేని దుస్థితికి వచ్చింది. ఈ క్రమంలో యుద్ధం వద్దంటూ కాళ్లావేళ్లా పడింది. మరోవైపు ప్రతీ ఉగ్రదాడిని యుద్ధచర్యగానే పరిగణిస్తామని శనివారం భారత్ చేసిన ప్రటకనతో వణికిపోయింది. మరోవైపు బలూచీస్థాన్ స్వతంత్రం ప్రకటించకుంది. ఈ క్రమంలో భారత్‌తో తలపడలేని పరిస్థితిలో చేతులెత్తేసింది. ఇప్పటికే చేయాల్సిన నష్టం చేసిన భారత్ కూడా ...కాల్పుల విరమణకు సరేనంది. అయితే..షరతలు వర్తిస్తాయని తేల్చిచెప్పేసింది. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి జై శంకర్ కాల్పుల విరమణ ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. మొత్తంగా పహల్గామ్ ఊచకోత తరవాత..పివోకెలో ఉగ్ర శిబిరాలపై దాడితో పాక్ దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది. తామేమీ తక్కువ తినలేదని బీరాలకు పోయి యుద్ధానికి కాలు దువ్వింది. గత బుధవారం భారత్ ఉగ్రశిబిరాలను ధ్వంసం చేయగానే ..పాక్ యుద్ధానికే దిగింది. దీంతో భారత్ తన దెబ్బ ఎలావుంటుందో రుచి చూపింది. ఈ దెబ్బకే దిమ్మతిరిగిన పాక్ చేతులెత్తేసింది. ఇప్పటికే అక్కడి ఎంపిలు పాక్‌ను దమ్మెత్తి పోశారు. యుద్ధం చేయలేమని హెచ్చరించారు. వినకుండా ఆర్మీ చీఫ్ మునీర్ ఒత్తిడితో కాలుదువ్వి...కాళ్లు విరగొట్టుకుంది. మొత్తంగా గత కొన్ని రోజులుగా భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్- పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడిం చారు. ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగి స్తుందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడితో కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ఇప్పుడు భారత్ కన్నెర్ర చేయడంతో దిగ్గుతోచని పరిస్థితుల్లో పడింది. ఓవైపు ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందంటూ ప్రపంచ దేశాల ముంగిట రుణాల కోసం వెంపర్లాడుతూ, ఉద్రిక్తతలు తగ్గించేందుకు ముందుగా భారత్ చొరవ తీసుకోవా లంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. మరోవైపు, సొంత పౌరుల ప్రాణాలు బలపెట్టేందుకు నిస్సిగ్గుగా సిద్ధమవుతోంది. పాకిస్తాన్ దాడుల విషయంలో కేవలం ప్రతిసారీ మౌనంతో సాధ్యపడదని భారత్ ఇటీవల దాడులతో నిరూపించింది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి.

# సంపాదకీయం

## ప్రపంచానికి తెలిసొస్తున్న భారత్ సత్తా

అద్భుతం జరిగేటప్పుడు ఎవరూ గుర్తించలేరు, జరిగిన తర్వాత ఎవరూ గుర్తించాల్సిన పని లేదు. ఇది ఇప్పుడు నరేంద్రమోదీకి సరిగ్గా సరిపోతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు భారత్ వాయు రక్షణ, దాడి సామర్థ్యాలు ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా మార్చేశాయి. ఇదే నిదర్శనం ఆయన దూరదృష్టికి. ఆపరేషన్ సిందూర్ విజయం తర్వాత జరిగిన పరిణామాలు దేశం వాయు రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో మోదీ ప్రభుత్వం చేసిన అవిశ్రాంత కృషికి నిదర్శనంగా ఉన్నాయి. భారత్ తన గగనతలాన్ని రక్షించుకోవడమే కాకుండా ప్రపంచ వేదికపై తన శక్తిని నిరూపించుకో గలిగింది. జాతీయ భద్రత పట్ల ప్రధానమంత్రి మోదీ అచంచలమైన నిబద్ధత ఎప్పటికప్పుడు రుజువు అవుతూనే ఉంది.:ఉగ్రమూకల భరతపట్టిన భారత్‌పై పాకిస్థాన్ రగిలిపోతోంది. అవసరం ఉన్నప్పుడు ఉగ్రకుక్కల్ని ఉసిగొల్పి పబ్బం గడుపుకోవడం పాకిస్థాన్‌కు అలావాటుగా మారింది. ఆ దేశం తమ సైన్యం కంటే ఎక్కువగా ఉగ్రవాదులనే నమ్ముకుంటోంది. అందుకే వారి స్థావరాలను ధ్వంసం చేసిన భారత్‌పై కక్ష పెంచుకుంది. సుందరమైన ప్రదేశాలు చూసేందుకు వెళ్లిన పర్యాటకులపై ఏప్రిల్ 22న కాల్పులు జరిపారు. 26 మంది పొట్టన పెట్టుకున్నారు. దీనికి ప్రతిగానే భారత్ ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. దీంతో పేట్రేగిపోయిన పాకిస్థాన్ భారత్‌లో విధ్వంసం సృష్టించేందుకు విఫలయత్నం చేస్తోంది. భారత్‌ను దొంగ దెబ్బ తీసేందుకు అర్థరాత్రి వేళ క్షిపణి దాడులకు యత్నించింది. కానీ పాక్ కుట్రలను ముందే తెలుసుకున్న భారత్ ఆర్మీ అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టింది. ఇలాంటి పన్నాగాలు చేస్తుందన గ్రహించి అన్ని రక్షణ వ్యవస్థలను అలర్ట్ చేసింది భారత సైన్యం. పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టడానికి భారత వైమానిక దళంలోని ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థ చాలా అక్కరకు వచ్చింది. మొన్న, నిన్న రాత్రి జరిగిన దాడులను సమర్థంగా ఎదుర్కోగలిగింది. పాకిస్థాన్‌కు భయాన్ని పరిచయం చేసింది. గత దశాబ్దంలో భారత్‌రక్షణ మౌలిక సదుపాయాలను వ్యూహాత్మకంగా మార్చడానికి ఆ నిబద్ధత దారితీసింది. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీ అత్యాధునిక సాంకేతికత, వ్యవస్థలలో పెట్టుబడులపై ఫోకస్ చేసారు. దీని వల్ల భారత్ తన గగనతలాన్ని కాపాడుకోవడంలో సొంత శక్తిపై ఆధారపడగలిగింది. దీని కోసం బలమైన, మల్టీ లేయర్ వాయు రక్షణ వ్యవస్థను నిర్మించడంపై దృష్టి పెట్టింది. ఏదైనా ముప్పుకు వేగంగా పసిగట్టి కచ్చితత్వంతో రియాక్ట్ అయ్యే వాయు రక్షణ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఆపరేషన్ సిందూర్‌లో భారతదేశం సాధించిన విజయానికి ప్రతీకారంగా పాకిస్తాన్ ఇటీవల ప్రారంభించిన క్షిపణి దాడులు సమర్థవంతంగా తిప్పికొట్టాయి మనై సేనలు. భారత సాయుధ దళాలను అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలతో సన్నద్ధం చేయడంలో మోదీ ప్రభుత్వం చూపిన దూరదృష్టి కారణంగా ఇది సాధ్యమైంది. పాకిస్తాన్ ప్రయోగించిన ప్రతి క్షిపణిని అడ్డగించిన విధానం మన వద్ద ఉన్న వ్యవస్థల సామర్థ్యాన్ని చెబుతోంది. వేగవంతమైన, సమన్వయంతో రియాక్ట్ అయిన విధానం భారత్‌లో బలపడిన వాయు రక్షణకు స్పష్టమైన సూచనగా చెప్పవచ్చు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో ఆధునీకరణపై దశాబ్ద కాలంగా చేసిన పెట్టుబడి ఫలితంగా ఇది సాధ్యమైంది. భారతదేశ భద్రత కోసం మోదీ ప్రభుత్వ దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంది. లేటెస్ట్ వాయు రక్షణ వ్యవస్థలు, సాంకేతికతలో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టింది. భారతదేశ రక్షణను బలోపేతం చేసిన కీలక కొనుగోళ్లు పరిణామాలు ఇవే:ఎస్-400 ట్రయంఫ్ సిస్టమ్స్: ఈ అత్యాధునిక ఎస్-400 క్షిపణి వ్యవస్థల ఐదు స్క్వాడ్రన్‌ల ఒప్పందం 2018లో జరిగింది. ?35,000 కోట్లకు సంతకాలు జరిగాయి. ఇది ఇప్పుడు దేశ వాయు రక్షణ సామర్థ్యంలో గేమ్-ఛేంజర్‌గా నిలిచింది. చైనా, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఇప్పటికే మూడు స్క్వాడ్రన్లు పని చేస్తున్నాయి. అంటే భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత అధునాతన వైమానిక రక్షణ వ్యవస్థల్లో ఒకటిగా ఉంది. బరాక్-8 క్షిపణులు: 2017లో ఇజ్రాయెల్‌తో 2.5 బిలియన్ డాలర్లతో ఒప్పందం కుదిరింది. బరాక్-8 మధ్యస్థ-శ్రేణి ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించగల క్షిపణులను భటిండా వంటి కీలక ప్రదేశాల్లో ఉంచింది. ఈ క్షిపణులు భారతదేశ ఫ్రంట్‌లైన్ రక్షణలో కీలకమైన భాగంగా ఉన్నాయి. మోదీ ప్రభుత్వం స్వశక్తిపై దృష్టి పెట్టడం వల్ల ఆకాశ్ క్షిపణులు, ఆఖీఆూ-అభివృద్ధి చేసిన కౌంటర్-డ్రోన్ టెక్నాలజీలు వంటి స్వదేశీ వ్యవస్థలు అందుబాటులోకి వచ్చాయి. ఈ వ్యవస్థలు భారతదేశం తన భద్రతా అవసరాల కోసం విదేశీ వనరులపై ఆధారపడకుండా చేస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ కేవలం రక్షణాత్మక బలం గురించి మాత్రమే కాదు. ఇది భారతదేశం శక్తి సామర్థ్యాలను కూడా ప్రదర్శించింది. మోదీ నాయకత్వంలో భారత్ బలీయమైన రక్షణ వ్యవస్థను నిర్మించుకోవడమే కాకుండా ఆపరేషన్ నిర్వహించడంలో చూపిన కచ్చితత్వం అందర్నీ ఆశ్చర్యపరిచింది. భారత్ అభివృద్ధి చేసిన సూసైడ్ డ్రోన్‌లు ఆపరేషన్‌ను విజయవంతం చేశాయి. ఇవి కీలకమైన లక్ష్యాలపై అనుకున్నట్టుగానే దాడులు చేశాయి. ఇజ్రాయెల్‌కు చెందిన హారప్ డ్రోన్‌లు, వంటి అధునాతన క్షిపణులతో కూడిన రాఫెల్ ఫైటర్ జెట్‌లను ఉపయోగంతో భారత్ దాడి సామర్థ్యాలను మరింత బలోపేతం చేసింది. ఈ ఆధునిక ఆయుధాలు, దళాల వేగవంతమైన సమన్వయంతో కూడిన స్పందన ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపాయి.

# ప్రతి ఇంటికి పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాస్.**

**11.5 కోట్ల రూపాయలతో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు శంకుస్థాపన**

**1300 చదరపు అడుగుల విస్తీర్ణంలో 20 యూనిట్లు ఏర్పాటు**

**ఉద్యోగాలు పొందడమే కాకుండా ఉద్యోగాలు కల్పించే దిశగా పయనించాలి**







రామచంద్రపురం, మే 10 (శ్రీచక్ర)ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని దృఢ సంకల్పంతో రాష్ట్రంలో ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లను నిర్మించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం రామచంద్రపురం మండలం ద్రాక్షారామంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవాన్ని తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసే విధంగా రాష్ట్రంలోఫ్లాటెడ్‌ఫ్యాక్టరీకాంప్లెక్స్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించదల్చిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 39 ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. దీనిలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గంలో సుమారు4 ఎకరాల విస్తీర్ణంలో 11.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 26000 చదరపు అడుగుల నిర్మిత స్థలంలో కాంప్లెక్స్ ను నిర్మిస్తున్నామన్నారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లలో వివిధరకాలపారిశ్రామిక యూనిట్ల స్థాపన కోసం మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కాంప్లెక్స్ లలో ప్రధానంగా సూక్ష్మ మరియు చిన్న వ్యవస్థాపకులకు ప్లగ్ అండ్ ప్లే విధానంలో స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా చిన్నస్థాయిలో తయారీ, సేవా యూనిట్లు వాణిజ్య సంస్థలు గిడ్డంగులు అసెంబ్లింగ్ యూనిట్లను ఈ కాంప్లెక్స్ లలో ఏర్పరచుకోవచ్చాన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు నూతన వ్యాపార ఆలోచనలతో ప్రభుత్వాన్ని సంప్రదిస్తే వారికి బ్యాంకుల నుంచిలోన్లు,ప్రభుత్వంనుంచి రాయితీలు మంజూరు చేయించడంతోపాటు ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లలో యూనిట్లు నెలకొల్పడానికి అన్ని మౌలిక వసతులు కల్పించిన గదులను కేటాయించడం జరుగుతుందన్నారు. యువత ఉద్యోగాలు పొందడమే కాకుండా ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఏటా రాష్ట్రంలో 1,75,000 మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా ఇప్పటివరకు 8 లక్షల కోట్ల పెట్టుబడి రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందని మంత్రి తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గంలో 200 మంది మహిళలకు రామచంద్రపురం పట్టణంలో మార్కెట్ యార్డ్ ప్రాంతంలో షాపులు కేటాయించి ఉపాధి కల్పించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. వి ఎస్ ఎం కాలేజీ సమీపంలో సిఎస్ఆర్ నిధుల తో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. హసనాబాద్ నుంచి నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏరియాకు రోడ్డు విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో నాలుగు చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రభుత్వం ద్వారా రాయితీలు అందించడం జరిగిందన్నారు. తద్వారా 24 మందికి ఉపాధి కల్పించామని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. రామచంద్రపురం నియోజకవర్గంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడానికి కార్మిక శాఖ మంత్రి సుభాష్ ఎంతగానో కృషి చేశారన్నారు. రెండు వారాలలో టెండర్లు పిలిచి కాంప్లెక్స్ నిర్మాణ పనులు మొదలు పెడతామన్నారు. 8 నెలల లోపు సంబంధిత ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్లో 1300 చదరపు అడుగుల విస్తీర్ణం గల 20 యూనిట్ లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీకుంటున్నామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ఉన్న యువత పారిశ్రామిక యూనిట్లను నెలకొల్పుకొని స్వయం ఉపాధి పొందడానికి ఇది మంచి అవకాశం అన్నారు. ఔత్సాహిక యువకులు మంచి వ్యాపార ఆలోచనలతో వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వపరంగా ఔస్థాయిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడంతోపాటు సబ్సిడీలు మంజూరు చేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి డి అఖిల, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రమణారెడ్డి, జిఎం ఇండస్ట్రీస్ ప్రసాద్, జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,రామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి, ఎంపీపీ అంబటి భవాని ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# శాంతిని ఆకాంక్షించేది కమ్యూనిస్టులే

**ఫాసిజంపై విజయోత్సవ సభలో కె. రామకృష్ణ**






విజయవాడ, మే 9 (శ్రీచక్ర ):,ప్రపంచ యుద్ధాలు లేకుండా మానవాళి మొత్తం శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించేది కమ్యూనిస్టులు మాత్రమేనని, ఎక్కడ యుద్ధం సంభవించినా దానికి ప్రధానకారణం కేవలం సామ్రాజ్యవాద దేశాల ఆయుధ పెత్తనం, చిన్న దేశాలలో ఉన్న సంపద మీద ఆధిపత్యానికి సాగుతున్న కుట్రలేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు.రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీ నియంత హిట్లర్ పై సోవియట్ రష్యా విజయం సాధించి ఎనభై ఏళ్లు గడిచిన సందర్భంగా భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్), సిపిఐ ఎన్టీయార్ జిల్లా సంయుక్త ఆద్వర్యంలో శనివారం జరిగిన సభలో రామకృష్ణ ప్రసంగించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో ఇటీవల జరిగిన టెర్రరిస్టుల దాడుల్లో 26 మంది పర్యాటకులు బలయ్యారని, దీని పై మన దేశంలో ఉన్న ముస్లింలు, ముస్లిం రాజకీయ పార్టీలు అన్ని ముక్త కంఠంతో పాకిస్తాన్ వుగ్రవాదాన్ని ఖండించటం శుభ పరిణామం అన్నారు. పాకిస్తాన్ ఉగ్రదాడులు వ్యతిరేకంగా కేవలం తీవ్రవాద స్థావరాలపైన మాత్రమే మన దేశం దాడి చేయడం, ప్రపంచ దేశాలకు పాక్ దుశ్చర్యాల గురించి తెలిపి ఆ దేశాన్ని ఏకాకి చేయడం అందరూ సమర్థిస్తున్నారని వివరించారు. ప్రజలకు సరైన పాలన అందించలేని పాక్ ప్రభుత్వం మన దేశంలో మతపరమైన ఘర్షణలు రేకెత్తించే ప్రయత్నం చేసి విఫలం అయిందని తెలిపారు. ఈ ఘటనతో పాకిస్తాన్ మిలిటరీ, పాలకులు లాభపడాలని చూస్తున్నారని అన్నారు. ఫాసిజంపై సోవియట్ రెడ్ ఆర్మీ 80వ విజయోత్సవాల సందర్భంగా మే 9 న కాల్పుల విరమణ కోరుతూ రష్యా ప్రకటిస్తే దానికి ఉక్రెయిన్ అంగీకరించకపోవడాన్ని ఆయన విమర్శించారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం వాస్తవానికి నాటో కూటమికి, రష్యాకు మధ్య జరుగుతుందన్నారు. రష్యా వచ్చే టూరిస్టుల భద్రతకు ఏ మాత్రం హామీ ఇవ్వలేమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ నిస్సిగ్గుగా చెప్పడం అక్కడి పరిస్థితికి అద్దం పడుతుందని అన్నారు. ఉక్రెయిన్, రష్యాల యుద్ధం ఇన్నాళ్లు జరగడానికి కారణం నాటో కూటమి కుట్రల్లో భాగమే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. జనసాహితి సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు దివికుమార్, ప్రొఫెసర్ సి. నరసింహారావు రెండవ ప్రపంచ యుద్ధ పరిణామాలు, రెడ్ ఆర్మీ చేసిన త్యాగాలు వివరించారు. సోవియట్ అధినేత స్టాలిన్ అసమాన నాయకత్వాన్ని, సోవియట్ పౌరుల ప్రాణ తర్పణాలు గురించి చెప్పారు. ఇలాంటి యుద్ధాలు మళ్ళీ మళ్ళీ జరక్కుండా రష్యా దేశంలో పాఠశాల చిన్నారులు శాంతి గీతాలు ఆలపిస్తారని ప్రొఫెసర్ నరసింహారావు సోవియట్ వెళ్లినప్పటి తన అనుభవాలను వివరించారు. యుద్ధంలో జర్మన్ సేనలకు పట్టుబడిన కుమారుడు యాకొవ్ జుగశ్ విల్లి ప్రాణాలకోసం జెర్మనీ ఫీల్డ్ మార్షల్ ను వదిలేందుకు అంగీకరించకుండా స్టాలిన్ ధీరుడిలా నిలిచాడని అన్నారు. దివి కుమార్ మాట్లాడుతూ ఎక్కడ ఏ యుద్ధం జరిగినా బలయ్యేది సాధారణ పౌరులేనని, యుద్ధాలు ప్రజల మధ్య ఎప్పుడూ జరగలేదని యుద్ధాల వెనుక సామ్రాజ్య వాద దేశాల కుట్రలు చిన్న దేశాల మీద పెత్తనం కోసమే నని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆపరేషన్ సింధూర్ ప్రస్తావిస్తూ, దేశానికీ ఆపద వచ్చినప్పుడు సైనిక బలగాలకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని కోరారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలని అంటూ రెండో ప్రపంచ యుద్ధంలో సోవియట్ ప్రజల త్యాగాన్ని వివరించారు. సోవియట్ పై హిట్లర్ దాడి చేయడంతో యుద్ధ స్వభావం ప్రజా యుద్ధంగా మారిందని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రకటించకముందే మహాకవి శ్రీశ్రీ 'గర్జించు రష్యా, గాండ్రించు రష్యా, పర్జన్య శంఖం పూరించు రష్యా' గీతం రాసాడని కవి ముందుచూపు గురించి సభకు అధ్యక్షత వహించిన ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాగితాల రాజశేఖర్ తెలిపారు. 1941లో జెర్మనీ సోవియట్ పై దాడి చేయగానే అదే రోజు పలువురు కమ్యూనిస్టులు, దేశభక్తుల ఆధ్వర్యంలో ఏర్పడిన ఫ్రండ్స్ అఫ్ సోవియట్ యూనియన్ ఇప్పుడు ఇస్కఫ్ గా పని చేస్తూ 84 సంవత్సరాల శాంతి, స్నేహ సంబంధాల పయనాన్ని కొనసాగిస్తుందని వివిరించారు. ఎపి మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మత్స దుర్గాభవాని, సిపిఐ ఎన్టీయార్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, సిపిఐ నగర పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, కొట్టు రమణ, బుట్టి రాయప్ప, కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య , దోనేపూడి సూరిబాబు, కొడాలి ఆనందరావు, టాక్సీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఖుద్దూస్, సాంబశివరావు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చలం, బుడ్డి రాజా, ఇస్కఫ్ నాయకులు మోతుకూరి అరుణకుమార్, బుద్ధవరపు వెంకట్రావు, ఇస్కఫ్ జాతీయ సమితి సభ్యురాలు కాగితాల నిర్మల పాల్గొన్నారు. తొలుత యుద్ధం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ అభ్యుదయ గీతాలను ఎపి ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి. చంద్రా నాయక్, కోశాధికారి ఆర్. పిచ్చయ్య, జిల్లా అధ్యక్షులు శర్మ ఆలపించారు.

# జగన్ పార్టీలోకి ఉద్యోగ సంఘ నేతలు

విజయవాడ, మే 10, ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం ఒకటి చోటుచేసుకుంది. సార్వత్రిక ఎన్నికల అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలామంది నేతలు గుడ్ బై చెప్పారు. కనీసం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. ఆ పార్టీకి భవిష్యత్తు లేదని భావించిన చాలామంది నేతలు బయటకు వెళ్లిపోయారు. చివరికి పార్టీలో ముఖ్య నేతలు కూడా తమ దారి తాము చూసుకుంటున్నారు. దాదాపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇటువంటి తరుణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు పెరుగుతున్నాయి. మొన్న ఆ మధ్యన పీసీసీ మాజీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరికొందరు కాంగ్రెస్ నేతలు చేరుతారని ప్రచారం జరిగింది. అయితే తాజాగా ఉద్యోగ సంఘాల మాజీ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం. వైసిపి హయాంలో చాలామంది ఉద్యోగ సంఘం నేతలు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేశారు. వారంతా ఇప్పుడు అధికారికంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ ఉద్యోగులు, పెన్షనర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో ఉద్యోగ సంఘం మాజీ నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉద్యోగుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బివి సుబ్బారావు, ఏపీ ఎన్జీవో సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, రెవెన్యూ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయసింహారెడ్డి, కృష్ణ జిల్లా ఎన్జీవో సంఘం నాయకుడు తోట సీతారామాంజనేయులు, శ్రీకాకుళం జిల్లా మాజీ ఎన్జీవోస్ కార్యదర్శి ఉమామహేశ్వరరావు తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతం నుంచి ఈ నేతలంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండేవారు. ఇప్పుడు అధికారికంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం.కూటమి ప్రభుత్వంప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయనందునే.. తామంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఉద్యోగ సంఘం మాజీ నాయకులు తెలిపారు. ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు న్యాయం జరగడం లేదని.. ఇప్పటివరకు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదు అన్నారు. ఉద్యోగులంతా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను తలచుకుంటున్నారని.. మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పుకొచ్చారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసేందుకు తాము కృషి చేస్తామని ప్రకటించారు.

# డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన మహిళా డాక్టర్,

ఒమేగా హాస్పిటల్ సీఈవో చిగురుపాటి నమ్రత ముంబైకి చెందిన వంశ్ టక్కర్ అనే స్మగ్లర్ నుంచి కొకైన్ కొనుగోలు చేస్తూ.. తన నివాసం షేక్‌పేట్‌లోని అపర్ణ వన్ అపార్ట్‌మెంట్‌లో దొరికిన చిగురుపాటి నమ్రతవంశ్ టక్కర్‌కు రూ.5 లక్షలు ఆన్‌లైన్ ద్వారా పంపి 53 గ్రాముల కొకైన్ ఆర్డర్ ఇచ్చిన చిగురుపాటి నమ్రత విశ్వసనీయ సమాచారంతో నమ్రత కొకైన్ తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న రాయదుర్గం పోలీసులు



# దేశంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## ప్రజలు అనవసరమైన భయాందోళనలకు గురి కావొద్దు సోషల్ మీడియాలో పుకార్లను వ్యాపింప చేయొద్దు

కర్నూలు, మే 10 (శ్రీచక్ర): దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. విపత్తుల నిర్వహణ శాఖ అప్రమత్తంగా ఉండడంతో పాటు ఎన్డీఆర్ఫ్ , ఎస్డీఆర్ ఎఫ్ , హోంగార్డ్స్, పోలీస్, రెవెన్యూ, ఎన్సీసీ , సివిల్ డిఫెన్స్ సిబ్బంది, హాస్పిటల్స్ తదితర విభాగాలు అన్నీ సమన్వయంతో 24/7 పని చేయడానికి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు..అవసరమైన వస్తువులు, రేషన్, మందులు, నూనె (ఇంధనం) తదితర నిత్యావసర వస్తువులను ప్రజలకు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ప్రజలను తరలించడానికి, ప్రజలను సురక్షిత ప్రదేశాలలో ఉంచడానికి తగిన జిల్లా ఆకస్మిక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు..సోషల్ మీడియాలో అనవసరమైన పుకార్లు, ట్రోల్‌లను వ్యాపింప చేయకూడదని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. ప్రజలు అనవసరమైన భయాందోళనలకు గురి కావొద్దు అని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అత్యవసర పరిస్థితులు నెలకొన్న సందర్భంలో ప్రజలు ఎలా ప్రవర్తించాలి అని, ఎప్పటికప్పుడు వీడియోలు విడుదల చేస్తారని, వాటిని చూసి అవగాహన పొంది, అనుసరించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎక్కడైనా పేలుడు పదార్థాలు కనుగొన్నట్లయితే వెంటనే పోలీస్, రెవెన్యూ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని, అలాగే ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండాలని, జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# జర్నలిస్టు సురేంద్రబాబు కుటుంబాన్ని ఆదుకోండి



కర్నూలు, మే 10 (శ్రీచక్ర); ఉమ్మడి కర్నూలు జిల్లా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కెమెరామెన్ స్వర్గీయ జగ్గుల సురేంద్రబాబు అకాల మృతి అందరిని కలిచీ వేసిందని జర్నలిస్టులు మీసాల రామస్వామి, శ్రీను,వలి, రవి, రంగా, మధులు తెలిపారు. శనివారం కర్నూల్ నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిని కలిసి జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ స్వర్గీయ జగ్గుల సురేంద్రబాబు అకాల మృతి ఆ కుటుంబాన్ని కలచీ వేసిందని, సురేంద్రబాబు భార్యకు ఉద్యోగం, పిల్లలకు చదువు తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వారు కోరారు.

# కర్నూలు ఎస్సీ, ఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వై. శ్రీహరి నియామకం



కర్నూలు లీగల్, మే 10(శ్రీ చక్ర) : కర్నూలు 6వ అదనపు జిల్లా స్పెషన్స్ జడ్జి మరియు ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసుల విచారణ న్యాయస్థానానికి ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాది వై. శ్రీహరిని నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన నియామక పట్ల కర్నూల్ బార్ జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు హరినాథ్ చౌదరి, వెంకటేశ్వర్లు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు రామదాసు, మోహన్ రెడ్డి, కాశీ విశ్వనాథ్ లు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా శ్రీ నరసింహా స్వామి జయంతి



మంత్రాలయం, మే 10,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి జయంతి ఉత్సవాలు పీఠాధిపతులు సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, శనివారం ఘనంగా జరిగాయి. నరసింహా స్వామి జయంతి సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామికి విశేష పూజలు చేశారు. సంస్థాన పూజల్లో భాగంగా ముందుగా లక్ష్మీ నృసింహా స్వామి ప్రతిమకు విశేష అభిషేకాలు నిర్వహించారు. మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీవ నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. భక్తులు రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం లక్ష్మీ నరసింహా స్వామి జయంతి సందర్భంగా పూజల్లో పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

## కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ కర్నూల్ జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రానా





కర్నూలు, మే 10 (శ్రీచక్ర): ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, కర్నూల్ జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రానాలు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు.ఈసంధర్భంగాఈరోజుజిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# అమాయకులపై దాడి చేసిన ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకున్న మోడీ :మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



కర్నూలు, మే 10 (శ్రీచక్ర): పహాల్గంలో అమాయక ప్రజలపై దాడి చేసిన ఉగ్రవాదులపై కసి ప్రధానమంత్రి మోడీ తీర్చుకున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు శనివారం రాత్రి స్థానిక టీజీవి కళాక్షేత్రంలో జై జవాన్ కల్చరల్ ఫెస్టివల్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా భారతమాత చిత్రపటానికి ఆయన క్షీరాభిషేకం చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు కళాక్షేత్రం అధ్యక్షులు ప్రతి ఓబులయ్య స్వాగతం పలుకుతూ వారం రోజులపాటు దేశభక్తి గీతాలు నృత్యాలు ప్రదర్శిస్తూ సైనికులకు అంకితం చేస్తామన్నారు అనంతరం టీజీ మాట్లాడుతూ సైనికుల త్యాగాలను వెలకట్టలేమన్నారు వాళ్లు దేశం కోసం ప్రాణాలర్పిస్తున్నారని తెలిపారు సైనికుల్లో మాజీ సైనికులు అంటూ లేరని ఒకసారి సైనికుడిగా పని చేసిన తర్వాత వారు జీవితాంతం దేశభక్తులు గాని జీవిస్తారన్నారు 16వ తేదీ వరకు సైనిక సేవలను కీర్తిస్తూ కళాక్షేత్రంలో కార్యక్రమాలు ఉంటాయన్నారు అనంతరం ఎస్ మహమ్మద్ మియా నేతృత్వంలో దేశభక్తి గీతాలు జానపద గేయాలు ఆలపించారు ఇందులో కరీముల్లా బృందం పాల్గొంది కార్యక్రమంలో యాగంటి ఈశ్వరప్ప శ్రీనివాసరెడ్డి బాల వెంకటేశ్వర్లు సివిరెడ్డి వివి రమణారెడ్డి పీ రాజారత్నం రాముడు సంఘ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు


# మార్షల్ ఆర్ట్స్ లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు

## సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ




కర్నూలు స్పోర్ట్స్, మే 10 (శ్రీచక్ర) :యుద్ధకళలతో సమానమైన ఉషూ మార్షల్ ఆర్ట్స్ లో సాధన చేయడం వల్ల దేశ త్రివిధ దళాలకు ఎంపికై దేశ రక్షణలో పాలుపంచుకోనే అద్భుతమైన అవకాశాలు ఉంటాయని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూల్ నగరంలోని పెద్ద మార్కెట్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఈనెల 13, 14వ తేదీల్లో నగరంలోని బి క్యాంప్ లో ఉన్న శ్రీ టీజీ లక్ష్మీ వెంకటేష్ కళ్యాణ మండపంలో జరగనున్న రాష్ట్ర, జిల్లా స్థాయి ఉషూ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు తన సొంత ఖర్చులతో ఆయన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉషూ మార్షల్ ఆర్ట్స్ క్రీడ సంఘం కార్యదర్శి టి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ఉషా లాంటి మార్షల్ ఆర్ట్స్ లో సాధన చేయడం వల్ల విద్యార్థుల్లో ఆత్మ రక్షణతో పాటు సమాజ రక్షణ వంటి పోరాటపటిమ అలవడుతుందని చెప్పారు. ముఖ్యంగా దేశ రక్షణలో కీలక పాత్ర వహిస్తున్న ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్ లాంటి రక్షణ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు మంచి అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ప్రతి ఒక్కరు పోటీ అధికంగా ఉండే రంగాలైన డాక్టర్లు, ఇంజనీర్లు కావాలని కోరుకుంటున్నారని, కానీ మాతృభూమికి సేవ చేసే రక్షణ రంగంలో ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నించడం లేదని చెప్పారు .మాతృభూమికి సేవ చేసే అవకాశం ఆర్మీ నేవీ, ఎయిర్ ఫోర్స్ రంగాలలో ఉన్న ఉద్యోగాలలో చేరడం వల్ల పుష్కలంగా ఉంటుందని చెప్పారు .ప్రపంచంలోని చాలా దేశాలలో ఈ రంగాలలో కచ్చితంగా ఒకటి రెండు సంవత్సరాలు అయినా సేవలు అందించాలన్న నిబంధనలు ఉన్నాయని, ఇది ఎంతో ప్రాధాన్యత ఉన్న రంగాలని వివరించారు. దేశ సమగ్రత కోసం, దేశ రక్షణ కోసం యువత డిఫెన్స్ రంగంలోకి అడుగు పెట్టాల్సిన అవసరం ఎంతో ఉందని వివరించారు . ఉషూ మార్షల్ ఆర్ట్స్ ఒలంపిక్స్ క్రీడల్లో ఉందని ఇందులో రానిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ముఖ్యంగా క్రీడల్లో పాల్గొనడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఇందులో ప్రాణాయామం, మెడిటేషన్, యోగ వంటి ఆరోగ్యానికి ఉపయోగపడే ఎన్నో అంశాలు మిళితమై ఉంటాయని చెప్పారు. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో ఉదయం, సాయంత్రం వేళల్లో క్రీడల్లో సాధన చేయడం మంచిదని ఆయన సూచించారు. ఎండ వేడిమి నేపథ్యంలో చాలామంది వడదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉందని ,వడదెబ్బ లక్షణాలను గుర్తించి వెంటనే అవసరమైన చికిత్స పొందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు .లేదంటే వడదెబ్బ వల్ల మనిషి శక్తి కోల్పోవడం, డిహైడ్రేషన్, మూత్రపిండాల వైఫల్యం తదితర లక్షణాలతో ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కొనే అవకాశం ఉందని చెప్పారు. క్రీడాకారులు పరిశుభ్రమైన నీటిని తాగాలని ,కలుషితమైన నీటిని తాగడం వల్ల డయేరియా, టైఫాయిడ్, గ్యాస్ట్రోఎంటరైటిస్, జాండీస్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వివరించారు .క్రీడాకారులు సాధ్యమైనంత వరకు ఎండ వేడిమికి గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 13, 14 వ తేదీల్లో జరిగే రాష్ట్ర, జిల్లా స్థాయి ఉషూ కరాటే పోటీల్లో జిల్లా నుంచి 75 మంది క్రీడాకారులు పాల్గొనడం అభినందించదగ్గ పరిణామం అని వివరించారు. కర్నూల్ నగరంలో క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం నిరంతరం ఉంటుందని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ వెల్లడించారు.

# భారత రక్షణ దళాలకు అండగా ఉంటాం మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు, మే 10 (శ్రీచక్ర): పహల్గం ఉగ్రవాదుల దాడి నైపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదులతో యుద్ధం చేస్తున్నా భారత రక్షణ దళాలకు భారతదేశ ప్రజలందరూ అండగా ఉంటారని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శనివారం స్థానిక ఏ క్యాంపు ఆదిత్య నగర్ నందు నూతనంగా ఆధునికరించిన సాయి సుబ్రహ్మణ్యేశ్వర జ్ఞాన మందిరంలో విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ మనం ఏమి ఇచ్చిన సైనికుల రుణం తీర్చుకోలేమన్నారు. సైనికులు తమ కుటుంబాలను వదులుకొని దేశ ప్రజల రక్షణ కొరకు తమ ప్రాణాలను దారపోస్తున్నారని అన్నారు. అటువంటి సైనికులకు అండగా ఎల్లప్పుడూ ఉంటామని వారికి విజయం చేకూరాలని ప్రత్యేక పూజలు ప్రార్థనలు నిర్వహించినట్టు టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టి విజయ్ కుమార్, ఇల్లూరు లక్ష్మయ్య, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికురాలి బ్యాగ్ ను అప్పగించిన పోలీసులు

ఏలూరు,రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలు పోగొట్టుకున్న బ్యాగును రైల్వే పోలీసులు తిరిగి ఆమెకు అప్పగించారు. విజయవాడకు చెందిన రమాదేవి తిరుపతి వెళ్లి తిరుగు ప్రయాణంలో విజయవాడకు రైల్లో శనివారం ఉదయం వచ్చింది. రైలులో ఆమె బ్యాగును మర్చిపోయింది. వెంటనే విజయవాడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. విజయవాడ పోలీసులు, ఏలూరు రైల్వే పోలీసులను అలర్ట్ చేశారు. ఆ బ్యాగ్ ను ఏలూరు రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకుని తిరిగి రమాదేవికి అప్పగించారు.

# 100 చోట్ల నేతల కరువు

కడప, మే 10,వైసిపి అధికారానికి దూరమైన తర్వాత పరిస్థితి మారిందా? ఇప్పుడే అసలు సిసలు కష్టాలు మొదలయ్యాయా? అధికారాన్ని అనుభవించిన వారు సైడ్ అవుతున్నారా? ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేసినవారు ముఖం చాటేయడానికి కారణాలేంటి? ఎన్నికలకు ముందు చేసిన ప్రయోగమే వికటించిందా? దాదాపు 100 నియోజకవర్గాల్లో వైసిపి నాయకత్వం లోటు కనిపిస్తోందా? ఆ ప్రచారంలో నిజం ఎంత? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. జగన్ రెండోసారి విజయం కోసం చాలా రకాలుగా ప్రయోగాలు చేశారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 100చోట్ల కొత్త అభ్యర్థులను ప్రకటించారు. కొందరిని పక్కన పడేయడం, వేరే జిల్లాల నేతలను తీసుకొచ్చి పోటీ చేయించడం వంటి ప్రయోగాలు చేశారు. ఒకటి కాదు రెండు కాదు వంద చోట్ల వరకు ఇదే పని జరిగింది. కానీ అన్నిచోట్ల వైసిపి అభ్యర్థులు ఓడిపోయారు. దీంతో పక్కకు తప్పించినవారు అసంతృప్తితో పార్టీ నుంచి బయటకు వెళ్తున్నారు. కొత్తవారు సైతం తమకెందుకులే అంటూ ముఖం చాటేస్తున్నారు. ఐదేళ్లపాటు మంత్రి పదవులు అనుభవించిన వారు సైతం సైడ్ అయిపోతున్నారు. దీంతో వైసిపి అంటే జగన్ మాత్రమే అన్నట్టు నియోజకవర్గాల్లో పరిస్థితి ఉంది. ఇది ఇలానే కొనసాగితే మాత్రం ఇబ్బందికర పరిస్థితులు తప్పవు.వై నాట్ వన్ 175 అన్న నినాదంతో ఎన్నికల బరిలో దిగారు జగన్. వ్యతిరేకత ఉన్నచోట కొత్తవారిని ప్రయోగించారు. అయితే ఒక నియోజకవర్గంలో వ్యతిరేకత ఉన్నవారిని మరో నియోజకవర్గంలో అభ్యర్థిగా ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి. ఉదాహరణకు విజయనగరం జిల్లా రాజాం సిట్టింగ్ ఎమ్మెల్యే కంబాల జోగులపై వ్యతిరేకత ఉంది. ఆయనను తీసుకొచ్చి విశాఖ జిల్లా పాయకరావుపేట అసెంబ్లీ అభ్యర్థిని చేశారు. పాయకరావుపేట సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్ల బాబురావు తప్పించారు. ఆయనకు రాజ్యసభ పదవిని కట్టబెట్టారు. అయితే ఈ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో కంబాల జోగుల జాడలేదు. అలాగని గొల్ల బాబురావు సైతం పట్టించుకోవడం లేదు. దీంతో పార్టీ క్యాడర్ కు భరోసా ఇచ్చిన నేత లేరు.అయితే ఒకటి రెండు నియోజకవర్గాలే కాదు.. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో వైసీపీకి సరైన నాయకత్వం లేదు. ఎన్నికలకు ముందు చేసిన ప్రయోగాలు వికటించి చాలామంది నేతలు పార్టీకి దూరమయ్యారు. ఎన్నికలకు ముందు కొందరు పార్టీని వీడారు. ఎన్నికల తరువాత మరికొంతమంది పార్టీకి గుడ్ బై చెప్పారు. ఎన్నికలకు ముందు పక్కకు తప్పించిన నేతలు అసంతృప్తితో ఉన్నారు. అప్పటి నుంచే వారు ప్రత్యర్థులతో చేతులు కలిపారు. అటువంటివారు వైసిపి క్యాడర్ను పట్టించుకునే స్థితిలో లేరు. పైగా తమ వెంట మెజారిటీ క్యాడర్ను టిడిపిలోకి తీసుకెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. ఇలా ఎలా చూసుకున్నా వైసీపీకి ఇవి ఇబ్బందికర పరిణామాలే.2019 ఎన్నికల్లో 151 అసెంబ్లీ,22 పార్లమెంట్ స్థానాలతో అద్భుత విజయం సాధించింది వైసిపి.తాజా ఎన్నికల్లో అంతే సంచలనం సృష్టిస్తూ ఓటమి పాలైంది. పార్టీకి భవిష్యత్తు లేదనుకుంటున్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీని వీడేందుకు సిద్ధపడుతున్నారు. మరి కొందరు రాజకీయంగా సైలెంట్ అవుతున్నారు. కొత్తవారు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు తీసుకునేందుకు ముందుకు రావడం లేదు. గత ఐదేళ్లుగా ఇన్చార్జిలుగా ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చేశారు. ఈ ఐదేళ్లు కష్టపడినా తమకు టిక్కెట్ దక్కుతుందన్న గ్యారెంటీ కూడా చాలామందిలో లేదు. అందుకే పార్టీ భారాన్ని మోసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు.దీంతో వైసీపీకి నియోజకవర్గస్థాయిలో నాయకత్వ కొరత స్పష్టంగా కనిపిస్తోంది. మరి జగన్ ఎలా అధిగమిస్తారో చూడాలి.

# యుద్ధం మాకు వద్దు, అనివార్యమైతే ఎదుర్కొనేందుకు మేము సిద్ధం"

పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం మే 10( శ్రీ చక్ర )×యుద్ధం ఎవరు కోరుకోవడం లేదని అనివార్యమైతే సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు తగిన అవగాహనతో ప్రతి ఒక్క పౌరులు సిద్ధంగా ఉండాలి.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.అన్నారు.మినిస్టరీ ఆఫ్ సివిల్ డిఫెన్స్ ఇన్ ఇండియా రూపొందించిన సమాచారాన్ని క్రోడీకరించి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ తయారుచేసిన "యుద్ధం మాకు వద్దు, అనివార్యమైతే ఎదుక్కునేందుకు మేము సిద్ధం" అనే పుస్తకాన్ని శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి డాక్టర్ ఆర్.కుమరేశ్వరన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ యుద్ధాన్ని ఎవరు కోరుకోరని, యుద్ధం వలన ప్రజలను, ఆర్థిక వనరులను పెద్ద మొత్తంలో కోల్పోవాల్సి వస్తుందని ఇది ఏ దేశానికైనా తీరని లోటు అన్నారు. ఏ దేశమైన చర్చల ద్వారా పరిష్కరించుకోవాలనే కోరుకుంటుందని, యుద్ధ వాతావరణం నెలకొన్న దేశాలే కాకుండా ఇతర దేశాలు కూడా ఇటువంటి సందేశాలను అందజేస్తాయన్నారు. రెండు దేశాల యుద్ధం ప్రభావం మిగతా దేశాల మీద కూడా ఎంతో కొంత పడుతుందని ఇది అందరికీ తెలిసిందే అన్నారు. మాకు యుద్ధమే కావాలి అని మొండి వైఖరితో ముందుకు వస్తే, పొరుగు దేశాన్ని ఎదుర్కోవడానికి త్రివిధ దళాలతో పాటు, పౌరులు కూడా సైనికులుగా మారి ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. ఎటువంటి శిక్షణ లేని పౌరులు కూడా అవగాహన కలిగి ఉండడం ద్వారా యుద్ధ సమయంలో ఉన్న పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి వీలవుతుందనే ఉద్దేశంతో, ముందస్తు జాగ్రత్తల సమాచారాన్ని పుస్తక రూపంలో ముద్రించడం జరిగిందన్నారు. ఈ బుక్లెట్ సమాచారం అన్ని స్థాయిలోని జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారికి సూచించారు.

## నిత్య అన్నదానానికి లక్ష విరాళం.



రామచంద్రపురం,మే 10(శ్రీచక్ర) దక్షిణ కాశీగా విరాజులుతున్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన దాక్షారామం లో వేంచేసిఉన్న శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామి నిత్య అన్నదానం ట్రస్ట్ కు లక్ష రూపాయల విరాళం విశాఖపట్నం వాస్తవ్యులు ఇమంద శ్రీనివాసరావు పద్మలత దంపతులు అందజేశారు. ఈ మేరకు శనివార లక్ష రూపాయలు విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిణి అల్లు వెంకట దుర్గా భవానికి నగదు రూపంలో అందజేశారు.

## మంత్రి సుభాష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేత నాగిరెడ్డి.



రామచంద్రపురం,మే 10(శ్రీచక్ర) బిజెపి నాయకులు హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకుశనివారంరామ చంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు కూటమికి చెందిన బీజేపీ పార్టీలో ఇటివల చేరిన నేపథ్యం లో ఆయన మంత్రి వాసంశెట్టి సుభాష్ ని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరిం చారు. ఈ సంద ంగాసర్పంచ్ సతీష్ రావు తమ గ్రామ మంత్రి సుభాష్ ని ఈసం ర్భంగా కోరిన ట్లు సర్పంచ్ సతీష్ రావు పేర్కొన్నారు



## దేశ క్షేమాన్ని కోరుతూ గోశాల లో లక్ష్మీనారాయణకు పూజలు. గోమాతకు నవధాన్యాల సమర్పణ.





రామచంద్రపురం,మే 10( శ్రీచక్ర)దేశ క్షేమాన్ని కోరుతూ బిజెపి నాయకులు ఆసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు లక్ష్మీనారాయణలను పూజించారు. ఈమేరకు శనివారం రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు త్రివిధ దళాల భారత సైన్యం, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ క్షేమాన్ని కోరుతూ చాగంటి వారి ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో లక్ష్మీనారాయణలను పూజించి గోమాతకు నవధాన్యాలు సమర్పించి నట్లు సర్పంచ్ సతీష్ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మొలకలొస్తున్న తడిసిన ధాన్యం – నేలనంటిన వరిచేలు...!

**అగమ్యగోచరంగా రైతుల పరిస్థితి**
**నష్టం అంచనాకు కానరాని అధికార యంత్రాంగం**
**ముందుకు సాగాని ధాన్యం అమ్మకాలు**





కాజులూరు,మే 10(శ్రీచక్ర) అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న అకాల వర్షాలకు తడిసిన ధాన్యం మొలకలు వచ్చి రైతులను కలవరపెడుతోంది.అలాగే నేలను అంతటిన వరి నీటిలో ఉండి పోవడంతో పలుచోట్ల కుళ్ళిపోయి రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నాయి . ఇంత జరుగుతున్నా అధికారులు రైతులకు పంట నష్టం అంచనా వేసేందుకు రాకపోవడం రైతులను మరింత కుంగదీస్తుంది. కాజులూరు మండల పరిధిలో గల పెనుమళ్ళలో వరి చేలలో మీరు నిల్వ ఉండి పండిన పంట కుళ్ళిపోతుందని, అలాగే కళ్ళల్లో ఉన్న ధాన్యం తడిసిపోయి మొలకలు వచ్చి నష్టం వాటిల్లుతోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే పరిస్థితి మండలంలో పలు చోట్ల రైతులకు కలిగింది.ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం చొరవ చూపకపోవడంతో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో పండిన వరిపంట అమ్మ కానికి సిద్ధం చేసుకున్న రైతులు నాలుగు రోజులుగా ఆయోమయానికి గురై వారి పరిస్థితిని అగమ్యగోచరంగా తయారైంది.ప్రతిరోజు వర్షం కురవడంతో ధాన్యాన్ని ఆరబెట్టడం మళ్లీ రాసులుగా పోగుచేసి పెట్టడం దినచర్యగా మారింది. మండు వేసవిలో కురుస్తున్న అకాల వర్షాలకు రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఇప్పటికీ మండలపరిధిలో 40 శాతం వరి పంట కోయలేదు. అలాగే మాసూలు చేసిన ధాన్యం పంట పొలాల్లో ,పుంత రహదారులు,ప్రదానం రహాదారుల వెంబడి అమ్మకానికి ఎదురుచూస్తున్నాయి. ఈ తరుణంలో ప్రతిరోజు ఎదోటైములో కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిచిపోవడంతో దాన్ని ఆరబెట్టడంలో రైతన్నలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మరో వారం రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటన చేయడంతో దాల్వా రైతులు మరింత ఆందోళన గురవుతున్నారు. చేతికి వచ్చిన పంట అమ్ముకుని సొమ్ము చేసుకునే అవకాశం ఉంటుందో లేదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం కురవడంతో రైతులు మరింత కలవరపాటు గురవుతున్నారు. మరోవైపు కొనుగోళ్లు నత్తనడకగా సాగడంతో ఎక్కడ ధాన్యం అక్కడే ఉ ందని కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే అదనుగా దళారులు మాత్రం తక్కువ ధరకే దాన్యం కొనుగోలు కొనసాగిస్తున్నారు.

## యూనివర్సిటీ టాపర్స్ గా లయన్ జి. వి. రావు మోడరన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు



రామచంద్రపురం,మే 10 ( శ్రీచక్ర)శనివారం ప్రకటించిన ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ థర్డ్ సెమిస్టరు ఫలితాల్లో రామచంద్రపురం పట్టణంలో గల లయన్ జి. వి. రావు డిగ్రీ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్ పాయింట్స్ సాధించి యూనివర్సిటీ టాపర్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ 8.7 గ్రేడ్ పాయింట్స్ నుండి 9.4 గ్రేడ్ పాయింట్స్ వరకు బి.ఎస్.సి, బి, కామ్,బి.సి.ఎ.కి చెందిన 12మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.అనంతరం ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పూర్తి స్థాయిలో సిలబస్ బోధన, సమగ్ర ప్రణాళికతో తాము ఫలితాల్లో ప్రతీ విద్యా సంవత్సరం ముందజలో ఉ ంటున్నామని తెలిపారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులను అధినేత జి. వి. రావు, ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు, అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, మోడరన్ స్టాఫ్ ఈసంధర్భంగా అభినందించారు.

## టపాసులు కాల్చితే జైలుకే...

హైదరాబాద్, మే 10, హైదరాబాద్ నగరంలో బాణాసంచా కాల్చడంపై పోలీసులు నిషేధం విధించారు. పెళ్లిళ్లు, పండుగలు, షాపుల ప్రారంభోత్సవాలు వంటి ఏ సందర్భంలోనైనా సరే బాణాసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు.బాణాసంచా అమ్మేవారికి కూడా హెచ్చరికలు జారీ చేశారు. బాణాసంచా కాల్చితే జైలుకు పంపుతామని పోలీసులు స్పష్టం చేశారు.ఈ నిషేధానికి ప్రధాన కారణం దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులే. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం, దేశంలో యుద్ధ వాతావరణం నెలకొనడం, నగరంలో భద్రతా చర్యలు కొనసాగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. బాణాసంచా శబ్దాలు పేలుళ్లుగా అన్వయించుకునే ప్రమాదం ఉండటంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొనే అవకాశం ఉంది. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించవచ్చు. అంతేకాకుండా, బాణాసంచా శబ్దాలు భద్రతా దళాలపై అనవసరమైన ఒత్తిడిని కలిగిస్తాయి.దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో, బాణాసంచా కాల్చడం వల్ల ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్పందించడం కష్టమవుతుంది.హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, 1348 ఫస్లీ (నం. ఎచ్) సెక్షన్ 67 (సి) కింద ఆయనకు అప్పగించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ ఆదేశాలు జారీ చేశారు. ఈ చట్టం ప్రకారం ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంటే బాణాసంచాపై నిషేధం విధించే అధికారం పోలీసులకు ఉంటుంది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ నిషేధాజ్ఞలు తదుపరి ఆదేశాల వరకు కొనసాగుతాయని తెలిపారుఈ నిషేధం కేవలం బాణాసంచా కాల్చడంపై మాత్రమే కాకుండా, వాటి అమ్మకాలపై కూడా వర్తిస్తుంది. లైసెన్స్ ఉన్న బాణాసంచా దుకాణదారులు కూడా ఈ సమయంలో బాణాసంచా అమ్మకాలు జరపకూడదని పోలీసులు హెచ్చరించారు.

# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన. 31 మంది ఎంపిక





రామచంద్రపురం , మే 10( శ్రీచక్ర) శనివారం రామచంద్రపురం వివిఎస్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ప్రముఖ సంస్థ టాటా ఎలక్ట్రికల్స్ వారితో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు నిరుద్యోగులు తరలివచ్చారు. టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ హెచ్ఆర్లు మేజర్ సరిత, దీపిక, శాంతిల్ లు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం అభ్యర్థుల యొక్క స్కిల్ నైపుణ్యత గుర్తించేందుకు పరీక్ష నిర్వహించారు. పరీక్షలో ఎంపికైన 31 మంది మహిళలకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రప్రదముగా ప్రముఖ టాటా ఎలక్ట్రానిక్స్ వారితో మెగా జాబ్ మేళా నిర్వహించామన్నారు. ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా చదివిన వారు, 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారినే అప్రెంటిస్షిప్ కు ఎంపిక చేసామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ టాటా ఎలక్ట్రికల్స్ యాజమాన్యంతో మాట్లాడి కోనసీమ జిల్లాలో ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రముఖ టాటా ఎలక్ట్రికల్స్ ఇంటర్వ్యూలో ఎంపిక అయిన వారికి మొదట అప్రెంటిస్షిప్ శిక్షణ ఇచ్చి ఆ శిక్షణా కాలంలో స్టైపండు ఇస్తారన్నారు. శిక్షణానంతరం పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తారని వెల్లడించారు. టాటా ఎలక్ట్రానిక్స్ ఎం ఎన్ సి కంపెనీ హోసూరులో వెయ్యి ఎకరాలకు పైగా విస్తీర్ణంలో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో, వసతులతో ఏర్పాటు చేయబడిందన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి ఎంపిక చేశారని తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, రవాణా ఇతర సదుపాయాలన్నీ కల్పిస్తారు అన్నారు. ఈ కంపెనీలో ఉద్యోగం సంపాదించిన వారందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని సత్యం ఆశాభావం వ్యక్తం చేశారు.

## తిన్నెల్లపూడిలో ఘన జీవామృతం తయారీ విధానం పై అవగాహన



కోట మే 10 (శ్రీచక్ర) : కోట మండలంలో ఉన్న తిన్నెలపూడి గ్రామంలో రైతులకు శనివారం ఘన జీవామృతం తయారీ విధానం పై అవగాహన కల్పించారు. జీవామృతం వినియోగం వల్ల అధిక దిగుబడిలు వస్తాయని తెలిపారు.ఆవు మూత్రం,ఆవు పేడ,బెల్లం,శెనగపిండిని వినియోగించి తయారు చేయాలన్నారు.ఈ విధానంలో ఐదు ప్రధాన పంటల విత్తనాలు బంకమట్టి ఘనజీవామృతం బూడిద కలిపి పెల్లటైజేషన్ చేయడం జరిగింది. అదేవిధంగా 16 రకాల విత్తనా లతో కలిపి పొలంలో పీఎండీఎస్ చెల్లించే విధానం చేశారు. అదేవి ధంగా భూమి తేమ లేకపోయినా విత్తనం చెడిపోకుండా ఉండి వర్షం పడ్డ తక్షణమే మొలక వస్తుందని మోడల్ మేకర్ ఐ శ్రీనివాసులు రైతులకు క్షుణ్ణంగా వివరించారు. అదేవిధంగా తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ డిపిఎం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మ,ఐ సి ఆర్ పి శివకుమారి, రైతులు పాల్గొన్నారు.



## తిరుపతిలో మాక్ డ్రిల్

తిరుపతి,తరుపతిలో ఆక్టోపస్, సివిల్ పోలీసులు, ఏఆర్ పోలీసులు బలగాలు, బాంబ్ డిస్పోస్ టీంలు, డాగ్ స్క్వాడ్ టీంలు నాలుగు టీంలుగా విడిపోయి ఎదైన అవాంఛనీయ సంఘటనలు జరిగితే ప్రజలను ఎలా రక్షించాలనే దానిపై తిరుమలలో మాక్ డ్రీల్ నిర్వహించడం జరిగింది.భారతదేశం, పాకిస్తాన్ మధ్య యుద్ధవాతావరణం నెలకొనివున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తంగా చేసేందుకు తిరుమలలో మాక్ డ్రిల్ కార్యక్రమం జరిగింది. 130 మంది ఆక్టోపస్, పోలీసు, టీటీడీ నిఘా మరియు భద్రత విభాగం, బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాల అధికారులు, సిబ్బంది నాలుగు బృందాలుగా విడిపోయి ప్రజలను ఎలా రక్షించాలనే దాని కార్యక్రమం నిర్వహించారు. భారత్–పాక్ వార్ నేపథ్యంలో భక్తుల్లో ధైర్యాన్ని నింపేలా ముందస్తు జాగ్రత్తగా మాక్ డ్రిల్ నిర్వహించి తిరుమలలో శ్రీవారి ఆలయం, కాటేజీలు, జిఎమ్ సీ టోల్ గెట్ నుండి ఆర్టీసి బస్టాండ్ వంటి రద్దీ ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ తో తనిఖీలు చేశారు.అనుమానిత వ్యక్తులను ప్రశ్నించడంతో పాటు బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. తిరుమలకు వచ్చే వాహనాలు, మఠాలు, అతిథి గృహాలు, శ్రీవారిమెట్లు, స్థానిక నివాస ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిరుమల డి ఎస్ పి శ్రీ విజయ్ కుమార్, ఆక్టోపస్ డిఎస్పి విశ్వనాథం, టీటీడీ విజిఓ సురేంద్ర, అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పదేళ్ల నుంచి టీటీడీ ఉచిత వివాహాలు

తిరుమల, మే 10, శ్రీవారి సన్నిధిలో వివాహం చేసుకోవాలనుకుంటున్న వధూవరులకు శుభవార్త. శ్రీవారి సన్నిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వధూవరులకు ఉచితంగా వివాహాలను జరిపిస్తుంది. తిరుమల పాప వినాశనం రోడ్డులోని కల్యాణ వేదికలో వివాహాలు జరిపిస్తున్నామని టీటీడీ తెలిపింది. పురోహితుడు, మంగళవాయిద్యాలతో పాటు పసుపు, కుంకుమ, కంకణాన్ని ఉచితంగా టీటీడీ అధిస్తుంది. అయితే, వివాహానికి కావాల్సిన సామాగ్రిని వధూవరులే తీసుకెళ్లాలి. వధూవరుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలి.. వారురాలేని పక్షంలో సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించాలని టీటీడీ పేర్కొంది. వివాహం అనంతరం రూ.300 ప్రత్యేక ప్రవేశం ద్వారా వధూవరులతో పాటు ఇరువురి తల్లిదండ్రులను కలిపి మొత్తం ఆరుగురిని ఉచితంగా శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. ఆరు లడ్డూలను ఉచితంగా కౌంటర్లలో అందిస్తారు. అయితే, వధువుకు 18ఏళ్లు, వరుడికి 21ఏళ్లు నిండి ఉండాలి. ద్వితీయ వివాహాలు, ప్రేమ వివాహాలు నిర్వహించబోమని టీటీడీ పేర్కొందిస్లాట్ బుకింగ్ ప్రక్రియ ఇలా.. వధూవరులు తమ తల్లిదండ్రుల వివరాలతో పాటు ఆధార్ కార్డులను అప్ లోడ్ చేయాలి.బర్త్ సర్టిఫికెట్ లేదా పదో తరగతి మార్కుల జాబితా/టీసీ జతచేయాలి. వివాహ తేదీ, సమయాన్ని నిర్ణయించుకుని అప్ లోడ్ చేయాలి. ఆ తరువాత ధ్రువీకరణ పత్రం జారీ అవుతుంది. ఆ పత్రాన్ని తీసుకొని వివాహ సమయానికి 6గంటల ముందు తిరుమల కల్యాణ వేదిక వద్ద ఉన్న కార్యాలయంలో వివరాలను పరిశీలించుకోవాలి.కల్యాణ వేదిక వద్ద హిందూ వివాహ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. వధూవరుల వయసు ధ్రువపత్రాలు, నివాస ధ్రువ పత్రం, పెళ్లి ఫొటో, పెళ్లి పత్రిక, కల్యాణ మండపం రశీదుతో పాటు అవివాహితులుగా ఉన్నట్లు స్థానిక తహసీల్దార్ నుంచి ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి. ఇతర వివరాలకు 0877-2263433 నంబర్ ను సంప్రదించవచ్చు. 2016 నుండి తిరుమల పాపావినాశనం రోడ్డులోని కళ్యాణ వేదిక వద్ద టీటీడీ ఉచితంగా వివాహాలు నిర్వహిస్తూ వస్తోంది. ఇప్పటి వరకు 26,214 వివాహాలు జరిపించినట్లు టీటీడీ తెలిపింది.

## నా జీతమంతా అనాథ పిల్లలకే

కాకినాడ, మే 10, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు అండగా ఉండేందుకు ముందుకు వచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే నెల జీతాన్ని ఒక్కొక్కరికీ రూ. 5 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు.పరిపాలనలో తనదైన ముద్ర వేసేలా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముందుకెళ్తున్నారు. ఓవైపు తనకు కేటాయించిన శాఖలపై నిత్యం సమీక్షలు చేస్తూ? అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. మరోవైపు పలువురికి సాయం చేస్తూ తనలోని ఉదారతను చాటుకుంటున్నారు. తాజాగా పవన్ కల్యాణ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని అనాథ పిల్లలకు అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు.తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు అండగా తన నెల వేతనాన్ని ఇచ్చేందుకు పవన్ కల్యాణ్ ముందుకొచ్చారు. ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున సాయం అందించనున్నారు. మిగిలిన వేతనం కూడా వారి బాగోగులకే ఖర్చు చేయనున్నారు. ప్రతి నెలా వారి ఇంటి వద్దనే అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పదవి ఉన్నంతకాలం సాయం కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజల సంక్షేమంతోపాటు సమస్యల పరిష్కారం తన బాధ్యత అని ఉద్ఘాటించారు. శుక్రవారం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలకు తన వేతనం నుంచి ఒక్కొక్కరికీ నెలకి రూ. 5 వేల చొప్పున రూ. 2,10,000 ఆర్థిక సాయం అందించారు. "పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో శాసనసభ్యుడిగా గెలిపించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధితోపాటు సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత' అని చెప్పారు."పిఠాపురం ప్రజలు ఇచ్చిన అధికారం ద్వారా వచ్చిన జీతాన్ని అక్కడే వినియోగించాలని నిర్ణయించుకున్నాను. అందులో భాగంగా నియోజకవర్గం పరిధిలోని తల్లిదండ్రులు లేని బిడ్డల భవిష్యత్తు కోసం ఆ మొత్తం ఖర్చు చేయనున్నాం. పదవి ఉన్నంతకాలం వచ్చే జీతం మొత్తాన్ని ఆ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాం" అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు.ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శాసన సభ్యుడిగా ఎన్నికైన తర్వాత వేతనం తీసుకోకూడదని నిర్ణయించుకున్నాను. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్న భావనతోనే వేతనం తీసుకున్నాను.నన్ను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గం పరిధిలో కన్నవారు దూరమైన పిల్లల భవిష్యత్తు కోసం, వారి చదువుల ఖర్చు చేయాలనుకున్నాను. ప్రభుత్వం, పదవి ఉన్నంతకాల జీతం మొత్తం అనాథ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాను" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఈ చెక్కులను అందజేశారు. అందుబాటులో ఉన్న 32 మందికి స్వయంగా పవన్ కల్యాణ్ చేతుల మీదుగా నగదును అందజేయగా? మిగిలిన పది మందికీ జిల్లా యంత్రాంగం ద్వారా అందజేయనున్నారు. ఇకపై ప్రతి నెలా ఈ సాయం వారి ఇళ్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేయనున్నారు.

## భారత్ రెండోసారి అణుపరీక్షలు నిర్వహించింది ఈరోజే

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

1998లో మే నెలలో భారతదేశం రెండో అణు పరీక్షలను రాజస్థాన్ లోని పోఖ్రాన్‌లో నిర్వహించింది. వీటినే పోఖ్రాన్-2 అంటారు. 1998లో మే 11న మూడు, మే 13న రెండు మొత్తం ఐదు అణు పరీక్షలను పరీక్షించారు. అప్పటి భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి. ఈ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్‌లుగా ప్రధానమంత్రికి శాస్త్రీయ సలహాదారుగా వ్యవహరించిన ఎపిజె అబ్దుల్ కలామ్, అణుశక్తి సంఘం మాజీ అధ్యక్షుడు ఆర్.చిదంబరం వ్యవహరించారు. పోఖ్రాన్-2కు మరోపేరు ఆపరేషన్ శక్తి. మే 11న జాతీయ సాంకేతిక దినంగా జరుపుకొంటారు.

## తిరుమలలో అడగుడుగునా నిఘా

తిరుమల, మే 10, భారత్, పాక్ ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో కలియుగ వైకుంఠ క్షేత్రం తిరుమలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. తిరుమల భద్రత దృష్ట్యా అణువణువు పర్యవేక్షిస్తున్నారు పోలీసు శాఖ. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో ఏరియా డామినేషన్ నిర్వహించింది. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణంతో అప్రమత్తంగా ఉన్నామన్న పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశంలో ముఖ్యమైన ప్రాంతాల్లో తిరుమల ఒకటని, డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాల మేరకు తిరుమలలో ఏరియా డామినేషన్ గస్తీ నిర్వహించామన్నారు తిరుమల డీఎస్పీ విజయ్ శేఖర్. ఈ గస్తీ నిరంతరం కొనసాగిస్తా మన్నారు. ఆక్టోపస్ బలగాలు, విజిలెన్స్, పోలీసులతో కలిపి నాలుగు బృందాలుగా ఏర్పడి 138 మంది సిబ్బందితో తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు అలిపిరి వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. భక్తులను, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశాకే కొండ కు అనుమతిస్తున్న భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉంది.ఇక తిరుపతి విమానాశ్రయంలో హై అలర్ట్ కొనసాగుతోంది. ఇండియా పాక్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశంలోని విమానాశ్రయాల భద్రత పై కేంద్రం ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు తిరుపతి విమానాశ్రయం అధికారులతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎయిర్పోర్ట్ భద్రత పై సమీక్ష చేశారు. ప్రతి ప్రయాణికుడ్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపాలని ఆదేశించారు. అనుమానిత వస్తువులు, ప్రయాణికుల లగేజీ ని డాగ్ స్క్వాడ్ తో తనిఖీ చేసి అనుమతించాలని విమానాశ్రయ భద్రత సిబ్బందికి సూచించారు. సిఐఎస్ఎఫ్, ఆక్టోపస్, జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొనగా ఈ మేరకు భద్రతా చర్యలపై జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారుప్రస్తుత పరిణామాల నేపథ్యంలో శుక్రవారం తిరుమలలో ఏరియా డామినేషన్ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా 130 మంది ఆక్టోపస్, పోలీసు, నిఘా మరియు భద్రత విభాగం, బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం నాలుగు బృందాలుగా విడిపోయి పలు కార్యక్రమాలు చేపట్టారు.భారత్-పాక్ వార్ నేపథ్యంలో భక్తుల్లో ధైర్యాన్ని నింపేలా ముందస్తు జాగ్రత్తగా ఏరియా డామినేషన్ నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి ఆలయం, కాటేజీలు, బస్టాండ్ వంటి రద్దీ ప్రాతాల్లో తనిఖీలు చేశారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించడంతో పాటు బ్యాగులను క్షుణ్ణంగా తనికీ చేశారు. తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ప్రతిరోజు తిరుమల తిరుపతి దేవస్థానాల భద్రతా వ్యవస్థ ఎంత అప్రమత్తంగా ఉందో దుండగులకు ఒక హెచ్చరికలాగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్వామి వారి భక్తులకు భరోసాలాగా సందేశం ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇందులో ఆక్టోపస్, పోలీస్, టీటీడీ నిఘా మరియు భద్రత సిబ్బంది పాల్గొంటున్నట్లు చెప్పారు. ఏరియా డామినేషన్ భద్రత సిబ్బంది నాలుగు గ్రూపులుగా విడిపోయి సిఆర్ఓ, ఆర్ టిసి బస్టాండ్, శ్రీవారి ఆలయం, నందకం పరిసర ప్రాంతాలు, ఎంబిసి మరియు శ్రీవారి మెట్టు తదితర ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

## చర్చనీయంగా జగన్ కామెంట్స్



గుంటూరు, మే 10, ఎక్కడ ఉన్నా.. ఎవ్వర్నీ వదలబోం.. పార్టీ నాయకుల సమావేశంలో జగన్ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా వైసీపీ సానుభూతిపరులను ఇబ్బంది పెడుతున్న పోలీసుల పేర్లు రాసిపెట్టండి అని జగన్ చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యాఖ్యలపై పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది'మన కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి.. ఎవ్వరినీ వదలం.. సప్త సముద్రాల అవతల ఉన్నా విడిచిపెట్టం.. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదాం' అని వైసీపీ చీఫ్ జగన్‌మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కామెంట్స్‌పై ఇప్పుడు ఏపీ పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.'కేవలం వైసీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు.. కార్యకర్తలు పడుతున్న బాధను చూశాను. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తా. ఈరోజు చంద్రబాబు, పోలీసులు చేస్తున్నది దుర్మార్గం. వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో.. రేపు అదే పెరుగుతుంది. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడున్నా, రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం.. అది మామూలుగా ఉండదు' అని జగన్ వార్నింగ్ ఇచ్చారు.'ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను చూశాక నేను ఒకటే చెబుతున్నాను.. ఇప్పుడు బాధపడుతున్న కార్యకర్తలకు పూర్తి న్యాయం చేస్తాను. ఈరోజు తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు. సంబంధం లేకున్నా కేసుల్లో ఇరికిస్తున్నారు. ఇలాంటి రాజకీయాలు గతంలో ఏనాడూ చూడలేదు. చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే.. ఆయన ప్రజల్లో చులకన అయ్యారు. హామీలు అమలు చేయడం లేదు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. కాబట్టి, ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితి సృష్టిస్తున్నాడు' అని జగన్ వ్యాఖ్యానించారు'ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా, వెంటనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఒకరోజు తిరుపతి లడ్డూ అంటారు. ఇంకోరోజు సినీ నటి కేసు అంటారు. చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే.. ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోము' అని జగన్ స్పష్టం చేశారు.జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు.. అటు రాజకీయ నాయకుల్లో.. ఇటు పోలీసు వర్గాల్లో చర్చకు దారితీశాయి. గతంలో కూడా జగన్ కొందరు పోలీసు అధికారుల పేర్లు చెప్పిమరీ వార్నింగ్ ఇచ్చారు. కానీ.. నేరుగా పేర్లు రాసిపెట్టండి.. తర్వాత వాళ్ల సంగతి చెబుదాం అని ఎప్పుడూ అనలేదు. దీంతో పోలీసుల్లో జగన్ కామెంట్స్‌పై చర్చ జరుగుతోంది. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పనిచేసే ఎస్సై, సీఐ, డీఎస్పీ స్థాయి అధికారులు దీనిపై చర్చించుకుంటున్నారు.జగన్ చేసిన ఈ కామెంట్స్ వైసీపీలో జోష్ నింపాయని.. ఆ పార్టీ సీనియర్ నేత ఒకరు చెప్పారు. 'వాస్తవానికి క్షేత్ర స్థాయిలో మా పార్టీ కార్యకర్తలు, నాయకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే చాలామందిపై తప్పుడు కేసులు నమోదు చేశారు. చిన్న చిన్న వ్యాపారం చేసుకునే వైసీపీ సానుభూతిపరులను ఇబ్బంది పెడుతున్నారు. ఇవన్నీ జగన్ దృష్టికి తీసుకెళ్లాం. వారికి మనం అండగా నిలుద్దామని జగన్ హామీ ఇచ్చారు'

## ఆచితూచి దెబ్బ..

విజయవాడ, మే 10, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేసినా చేతికి మట్టి అంటకుండా చేసుకుంటారు. ప్రత్యర్థికి సానుభూతి కంటే తనపై వ్యతిరేకత రాకుండా చూసుకోవడంలో చంద్రబాబును మించిన వారు లేరు. జగన్ తరహాలో దూకుడుగా వ్యవహరించరు. అందుకే జగన్ అరెస్ట్ చేయాలని టీడీపీ సోషల్ మీడియాలో హోరెత్తిపోతున్నప్పటికీ తాను మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తూ కార్యకర్తలకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో తనను యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో వేసిన జగన్ ను క్షమించి చంద్రబాబు వదిలేస్తారని అనుకోవడం కూడా అవివేకమే అవుతుందిఅయితే రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసినా, ఏ కేసు నమోదు చేసినా అది జగన్ కు ప్లస్ గా మారి వచ్చే ఎన్నికల్లో తమకు నష్టం చేకూరుస్తుందని నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే రాష్ట్ర పరిధిలో కాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నట్లే కనపడుతుంది. జగన్ కు ప్రధానంగా మద్యం కుంభకోణం మెడకు చుట్టుకునేలా ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ టీం మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారులను ఇప్పటికే అరెస్ట్ చేసింది. రాజ్ కసిరెడ్డితో పాటు చాణక్య, దిలీప్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే తాజాగా ఈ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఎంటర్ కావడమే ఇప్పుడు ట్విస్ట్కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడీ మద్యం కుంభకోణానికి సంబంధించిన వివరాలను అందించాలని స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను కోరినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలు చేతులు మారాయని, మనీలాండరింగ్ కూడా పెద్దయెత్తున జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ విచారణకు సిద్ధమయింది. అంటే ఒక రకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్ కు స్పష్టమైన సంకేతాలు అందినట్లే అనుకోవాలి. మనీలాండ్ రింగ్ చట్టకింద ఈకేసును టేకప్ చేసిన ఈడీ కేసు నమోదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈడీ ఊరికే వచ్చి విచారణ చేస్తుందని అనుకోవడానికి వీలులేదు. దీని వెనక చంద్రబాబు నాయుడు ఉన్నారని వైసీపీ నేతలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నారు.ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రాజ్ కసిరెడ్డి తో పాటు వైసీపీ పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితో పాటు మరికొందరిని ఈడీ నిందితులుగా చేర్చడంతో ఇది జగన్ ను కూడా ఇరికించడానికి ముందస్తు ట్రయల్ అని ఈ కేసు తెలిసిన వారు అంటున్నారు. అయితే జగన్ మానసికంగా సిద్ధమయినప్పటికీ కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ తో పాటు సీబీఐ కూడా ఈ కేసులో ఎంటర్ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. అదే జరిగితే జగన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థలు విచారించే అవకాశాలు కూడా లేకపోలేదని పలువురు న్యాయనిపుణులు చెబుతున్నారు. అదే జరిగితే చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడలో సక్సెస్ అయినట్లేనని రాజకీయంగా కూడా కామెంట్స్ వినపడుతున్నాయి.

## ఎన్టీఆర్ జిల్లాల్లో స్పోర్ట్స్ సిటీ

విజయవాడ, మే 10, విజయవాడ-గుంటూరు నగరాల మధ్య కృష్ణా నది తీరంలో 34వేల ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తోన్న అమరావతి నగరంలో ఇక విజయవాడ పరిసర ప్రాంతాలు కూడా భాగం కానున్నాయి. స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి అవసరమైన భూములు ఎన్టీఆర్ జిల్లాలో రైతుల నుంచి భూముల్ని సేకరించేందుకు ప్రయత్నిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో ఇక ఎన్టీఆర్ జిల్లా కూడా భాగం కాబోతోంది. కృష్ణానదిలో ఉన్న లంక భూముల్ని స్పోర్ట్స్ సిటీ కోసం సమీకరించాలని భావించిన ప్రభుత్వం తాజాగా ఆ ప్రతిపాదనలు ఉపసంహరించుకుని ఎన్టీఆర్ జిల్లాలో భూములను సమీకరించేందుకు ప్రయత్నిస్తోంది. అమరావతి పై ఫుల్ ఫోకస్ పెట్టింది ఏపీ ప్రభుత్వం. ఒకవైపు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటూనే.. పనులు వేగవంతం చేయాలని చూస్తోంది. ఈనెల 2న ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన సంగతి తెలిసిందే. అటు తరువాత నిన్ననే క్యాబినెట్ సమావేశం జరిగింది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధానిని మున్ముందు కదిలించలేని పటిష్ట స్థితిలోకి చేర్చాలని నిర్ణయించారు. పార్లమెంట్లో గెజిట్ విడుదల చేసి చట్టబద్ధత కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు అమరావతి రాజధానికి అనుసంధానంగా అన్ని రంగాలను అభివృద్ధి చేయాలని కూడా భావిస్తున్నారు. అందులో భాగంగా స్పోర్ట్స్ సిటీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఎన్టీఆర్ జిల్లాలోని కృష్ణా నదికి దగ్గరగా ఉన్న ఓ నాలుగు గ్రామాలను రాజధాని పరిధిలోకి తీసుకురావాలని భావిస్తోందిఅమరావతిలో క్రీడా పరంగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వంకృతనిశ్చయంతో ఉంది. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేసి ప్రపంచంలోనే గుర్తింపు సాధించేలా అభివృద్ధి చేయాలని భావిస్తోంది. అందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఉన్న త్రిలోచనాపురం, మూలపాడు, కోటికలపూడి, జమీమాచవరం గ్రామాలను ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో భూములు సేకరించేందుకు గ్రామ సభలు నిర్వహించారు. రైతులు భూములు ఇవ్వడానికి అంగీకరించారు. స్పోర్ట్స్ సిటీ కోసం ఈ నాలుగు గ్రామాలను ఎంచుకున్నారు. అంతకుముందు కృష్ణా నదిలో ఉన్న చిన్నలంక, పెదలంక దీవులను సైతం అధికారులు పరిశీలించారు. అవి వరదలకు మునిగిపోయే అవకాశం ఉండడంతో వాటిని వద్దనుకున్నారు. వాటికి దగ్గరలో ఉన్న ఈ నాలుగు గ్రామాలను తాజాగా ఎంపిక చేశారు.మూలపాడులో ఇప్పటికే రెండు క్రికెట్ మైదానాలు ఉన్నాయి. ఈ ప్రాంతం స్పోర్ట్స్ సిటీకి అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. మూలపాడు నుంచి అమరావతికి గ్రాండ్ ఎంట్రన్స్ ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నారు. కృష్ణానది మీదుగా ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మించాలన్న ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. అందుకే ఈ నాలుగు గ్రామాలను ఎంచుకున్నట్లు సమాచారం. మూలపాడు లోనే అంతర్జాతీయ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా ఉంది. గురువారం ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని రైతులు చెప్పారు. త్వరలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం దిశగా అడుగులు పడనున్నాయి. ఈ స్పోర్ట్స్ సిటీతోపాటుగా అక్కడే దేశంలోనే అతిపెద్ద ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం ఈ నాలుగు గ్రామాలు ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఉన్నాయి. వాటిని అమరావతి పరిధిలోకి తేవాలని క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నారు. అంతకుముందే ఆయా గ్రామాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే తాము అమరావతి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ నాలుగు గ్రామాల ప్రజలు ఏకాభిప్రాయానికి వచ్చారు. స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ అక్కడే ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు రెండు వేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాలని కూడా భావిస్తోంది ఏపీ ప్రభుత్వం. ఎందుకుగాను అధ్యయనం కోసం ఇటీవల మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ఓ టీం గుజరాత్ లోని అహ్మదాబాద్ క్రికెట్ స్టేడియాన్ని పరిశీలించింది.విజయవాడ నగరానికి అతి సమీపంలో ఉన్న వ్యవసాయ భూముల్ని కూడా రాజధానిలో వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.ఎన్టీఆర్ జిల్లాను కూడా అమరావతి రాజధాని పరిధిలో కలిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అమరావతి నగరానికి కనెక్టివిటీ మొత్తం విజయవాడ మీదుగానే ఉంటుంది. హైదరాబాద్ నుంచి అమరావతి చేరుకోడానికి విజయవాడ వరకు ప్రయాణించాల్సి వస్తోంది.రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూముల్లో స్పోర్ట్స్‌సిటీ కోసం ప్రత్యేకంగా భూముల్ని కేటాయించే పరిస్థితులు లేకపోవడం ప్రత్యామ్నాయాల వైపు ప్రభుత్వం దృష్టి సారించింది. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు కోసం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని త్రిలోచనాపురం, మూలపాడు, కొటికలపూడి, జమీమాచవరం గ్రామాలను అమరావతి పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.ఎన్టీఆర్ జిల్లాలోని నాలుగు గ్రామాలను కూడా రాజధాని పరిధిలోకి కలిపితే కనీసం 4వేల ఎకరాలు ప్రభుత్వానికి సమకూరుతాయి. ఈ గ్రామాలు ప్రస్తుతం సీఆర్డీఏ పరిధిలో ఉన్నాయి


# స్పోర్ట్స్ న్యూస్

## ఆసియా కప్ స్థానంలో ఐపీఎల్.. బీసీసీఐ వ్యూహం ఫలించేనా..!




సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ 18వ సీజన్‌ను వారం పాటు వాయిదా పడింది. వారం తర్వాత పరిస్థితి ఏంటీ? అనేది ఇప్పుడు అభిమానులతో పాటు ఫ్రాంచైజీ యజమానులకు అంతుచిక్కడం లేదు. అయితే.. బీసీసీఐ మాత్రం త్వరలోనే మిగతా 16 మ్యాచ్‌లకు కొత్త షెడ్యూల్ ప్రకటించేందుకు సిద్ధమవుతోంది. త్వరితగతిన టోర్నీని నిర్వహించడంపై దృష్టి సారించిన భారత బోర్డు.. కొన్ని కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశముంది. వాటిలో ఆసియా కప్‌ఆతిథ్యాన్ని వదులుకోవడం ఒకటి.ఇక రెండోది బంగ్లాదేశ్‌తో పర్యటన(ను రద్దు చేసుకోవడం. వీటిలో ఏదో ఒకటి సాధ్యమైనా ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో 18వ సీజన్ తదుపరి మ్యాచ్‌లు ఆడించేందుకు వీలుంటుంది. ఇంతకూ.. బీసీసీఐ వ్యూహం ఫలించేనా? అనేది అందరినీ ఆలోచింపజేస్తుంది.'దేశంలో నెలకొన్న పరిస్థితులు.. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేశాం. ప్రస్తుతానికైతే లీగ్ నిర్వహణపై తుది నిర్ణయానికి రాలేదు. అయితే.. ఈ మూడు రోజుల్లో ఏం జరుగుతుంది? అనేది ఆసక్తిగా గమనిస్తున్నాం. పరిస్థితులు చక్కబడ్డాక కొత్త షెడ్యూల్ ప్రకటిస్తాం' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయని క్రిక్‌బజ్‌వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ తదుపరి మ్యాచ్‌లను ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో నిర్వహిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అది కూడా రెండు మూడు డబుల్ హెడర్‌లు ఆడించడం ద్వారా తక్కువ సమయంలోనే ఐపీఎల్‌ను పూర్తి చేయవచ్చని బీసీసీఐ భావిస్తోందట.ఆగస్టులో భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. అదే సమయంలో ఇంగ్లండ్ వేదికగా ది హండ్రెడ్ లీగ్‌షురూ కానుంది. ఆగస్టు 5 నుంచి 31 వరకు జరిగే ఈ లీగ్ కోసం విదేశీ ఆటగాళ్లు కొందరు ఐపీఎల్‌ను వీడాల్సి రావచ్చు. ఇక సెప్టెంబర్‌లో కరీబియన్ ప్రీమియర్ లీగ్(అఖఒ) ఉంది. ఆగస్టు 14 నుంచి సెప్టెంబర్ 21 వరకూ ఈ టోర్నమెంట్ సాగుతుంది.అయితే.. బీసీసీఐ వినతి మేరకు వెస్టిండీస్ బోర్డు సీపీఎల్ తేదీలను మార్చే అవకాశం ఉంది. కానీ, భారత బోర్డు మాత్రం ఆసియా కప్ ఆతిథ్యం వదులుకోవడం లేదా తటస్థ వేదికపై జరిపించడం ద్వారా.. ఐపీఎల్‌ను విజయవంతం చేసే అవకాశముంది. టీ20 ఫార్మాట్లో జరిగే ఈ 17వ ఎడిషన్ తేదీలు, వేదికలో మార్పు చేర్పులపై బీసీసీఐ ప్రతిపాదన చేస్తే.. అందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

## అదిదా ట్విస్ట్..! టెస్టులకు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్..?




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ సైతం రిటైర్మెంట్ ప్రకటించబోడుతున్నాడని.. ఈ మేరకు బీసీసీఐకి సమాచారం అందించినట్లుగా తెలుస్తున్నది. అయితే, బోర్డు ఉన్నతాధికారులు తన నిర్ణయంపై పునరాలోచించుకోవాలని విరాట్‌కు సూచించినట్లు సమాచారం. త్వరలో ఇంగ్లాండ్ పర్యటన నేపథ్యంలో విరాట్‌ను తన నిర్ణయాన్ని పునః పరిశీలించాలని బీసీసీఐ కోరినట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది.రోహిత్ శర్మ ఇటీవల టెస్ట్ క్రికెట్ నుంచి రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విరాట్ సైతం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వచ్చే నెలలో ఇంగ్లాండ్‌లో జరగనున్న ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు జట్టును ఎంపిక చేసేందుకు సెలెక్టర్లు త్వరలోనే సమావేశం కానున్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం.. ఆస్ట్రేలియా వేదికగా జరిగిన బోర్డర్ గవాస్కర్ సిరీస్ నుంచి కోహ్లీ తన టెస్టుల భవిష్యత్‌ను పరిశీలిస్తున్నాడు. ఆ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో సెంచరీ చేసిన విరాట్.. ఆ తర్వాత పెద్దగా పరుగులు చేయలేకపోయాడు.పెర్త్‌లో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ చేశాడు. ఆ తర్వాత కోహ్లీ మిగిలిన నాలుగు టెస్ట్ మ్యాచుల్లో ఏడు ఇన్నింగ్స్‌లలో 90 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆస్ట్రేలియా పర్యటనలో కోహ్లీ ఐదు టెస్టుల్లో తొమ్మిది ఇన్నింగ్స్‌లో 23.75 సగటుతో 190 పరుగులు చేశాడు. అంతకు ముందు న్యూజిలాండ్‌లో భారత పర్యటనలో కోహ్లీ బ్యాట్‌తో రాణించలేకపోయాడు. మూడు టెస్ట్‌ల్లోని ఆరు ఇన్నింగ్స్‌లో 15.50 సగటుతో 93 పరుగులు మాత్రమే చేయగలిగాడు.ఇప్పటికే రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో కోహ్లీ సైతం తన నిర్ణయాన్ని మార్చుకోకుండా రిటైర్మెంట్ ప్రకటిస్తే భారత జట్టుకు ఇబ్బందికరంగా మారనున్నది. భారత క్రికెట్‌లో ఒక అధ్యాయం ముగుస్తుంది. గత బుధవారం రోహిత్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. కివీస్, ఆస్ట్రేలియా పర్యటనలలో రాణించలేకపోయిన రోహిత్.. ఈ నిర్ణయం తీసుకున్నాడు. రోహిత్, విరాట్ ఇద్దరూ ఇప్పటికే టీ20లకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. విరాట్ సైతం టెస్టుల నుంచి రిటైర్ అయితే.. ఇద్దరూ ఇకపై వన్డేల్లో మాత్రమే కనిపించనున్నారు.ఇంగ్లాండ్ టూర్‌కు రోహిత్‌ను కెప్టెన్‌గా నియమించేందుకు సెలెక్టర్లు ఇష్టపడలేదని.. కేవలం బ్యాట్స్‌మెన్‌గా మాత్రమే పంపాలని నిర్ణయించినట్లు పలు నివేదికలు తెలిపాయి. ఈ క్రమంలోనే రోహిత్ శర్మ రిటైర్మెంట్ నిర్ణయం తీసుకొని ఉండవచ్చని భావిస్తున్నారు. న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన సిరీస్‌లో రోహిత్ మూడు మ్యాచ్‌ల్లో 15.17 సగటుతో 91 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా పర్యటనలో మూడు టెస్టుల్లో 6.20 సగటుతో 31 పరుగులు మాత్రమే చేయగలిగాడు.హిట్‌మ్యాన్ రిటైర్మెంట్ నేపథ్యంలో యువ ఆటగాళ్లకు కెప్టెన్‌గా ఛాన్స్ వచ్చే అవకాశం ఉంది. రోహిత్ స్థానంలో టాప్ ఆర్డర్‌లోకి కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, యశస్వీ జైస్వాల్ ఆడనున్నారు. అయితే, మిడిల్ ఆర్డర్‌లో ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో ఆడిన అనుభవం ఉన్న ఏకైక రిషబ్ పంత్ మాత్రమే. ఈ పరిస్థితుల్లో ఇంగ్లాండ్ పర్యటనలో మిడిల్ ఆర్డర్ బాధ్యత శ్రేయాస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, అభిమన్యు ఈశ్వరన్, ధ్రువ్ జురెల్, నితీష్‌రెడ్డి తదితర ఆటగాళ్లపై పడనున్నది. రవీంద్ర జడేజా సైతం వీరికి జతకానున్నాడు.ఇక టెస్టు కెప్టెన్ రేసులో శుభ్‌మన్ గిల్ ముందున్నాడు. అలాగే, జస్ప్రీత్ బుమ్రా సైతం రేసులో ఉన్నాడు. కోహ్లీ నిర్ణయాన్ని మార్చుకోకపోతే మార్గనిర్దేశం చేసేవారుండరు. 2014 డిసెంబర్ తర్వాత రోహిత్, కోహ్లీ ఇద్దరు లేకుండానే ఇంగ్లాండ్‌కు జట్టుకు వెళ్తుంది. కోహ్లీ డిసెంబర్ 2014లో భారత టెస్ట్ జట్టు కెప్టెన్‌గా నియామకమయ్యాడు. ఫిబ్రవరి 2022లో రోహిత్ కెప్టెన్ బాధ్యతలు స్వీకరించాడు.విరాట్ కోహ్లీ టీమిండియా తరఫున 123 టెస్టులు ఆడి 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. గత ఐదేళ్లలో విరాట్ సగటు తగ్గుతూ వస్తుంది.

## లంకతో ఫైనల్.. టైటిల్‌పై కన్నేసిన భారత అమ్మాయిలు..!




వన్డే వరల్డ్ కప్ ముందు భారత మహిళల జట్టు ముక్కోణపు వన్డే సిరీస్ ఫైనల్లో శ్రీలంక తో తలపడనుంది. టాపార్డర్, మిడిలార్డర్ సమిష్టిగా రాణిస్తుండడం, బౌలర్లు చెలరేగుతుండడంతో టీమిండియాకు విజయావకాశాలు మెరుగ్గానే ఉన్నాయి. అయితే.. చమరి ఆటపట్టు బృందాన్ని తక్కువ అంచనా వేయడానికి లేదు. లీగ్ దశలో ఇరుజట్లు చెరొక మ్యాచ్ గెలుపొందాయి. దాంతో, ఆదివారం ప్రేమదాస స్టేడియంలో జరుగబోయే బిగ్ ఫైట్‌లో విజయం ఎవరిని వరిస్తుంది? ట్రోఫీని ముద్దాడేది ఎవరు? అనేది ఆసక్తికరంగా మారింది.టీ20 వరల్డ్ కప్‌లో దారుణ ప్రదర్శన తర్వాత భారత జట్టు పుంజుకుంది. ముక్కోణపు సిరీస్‌లో సమిష్టిగా రాణిస్తూ శ్రీలంక, దక్షిణాఫ్రికాలకు చెక్ పెట్టింది. ఆరంభ పోరులో ఓపెనర్లు ప్రతీకా రావల్ అర్ధ శతకంతో రెచ్చిపోగా లంకపై 9 వికెట్ల తేడాతో గెలుపొందింది హర్మన్‌ప్రీత్ సేన. ఆ తర్వాత సఫారీలను 15 పరుగుల తేడాతో చిత్తు చేసింది.అయితే.. తదుపరి పోరులో శ్రీలంక 3 వికెట్లతో విజయం సాధించి భారత్‌కు షాకిచ్చింది. ఆ తర్వాత దక్షిణాఫ్రికాను ఓడించిన ఇండియా.. ఫైనల్‌కు దూసుకెళ్లింది. టైటిల్ పోరులో ఆతిథ్య లంకను ఢీ కొట్టేందుకు సిద్ధమైంది. ఆదివారం 4:30 గంటలకు మ్యాచ్ షురూ కానుందినిరుడు ఆసియా కప్ ఫైనల్లో భారత జట్టు ఆధిపత్యానికి శ్రీలంక గండి కొట్టింది. హర్మన్‌ప్రీత్ కౌర్ బృందానికి షాకిస్తూ శ్రీలంక విజేతగా నిలిచింది. దంబుల్లా వేదికగా జరిగిన మ్యాచ్‌లో లంక బౌలర్ల ధాటికి భారత్ 165 పరుగులకే పరిమితమైంది. ఛేదనలో ఆదిలోనే వికెట్లు పడినా హర్షిత సమరవిక్రమ 69 అజేయంగా నిలిచి చిరస్మరణీయ విజయంతో ట్రోఫీ కలను సాకారం చేసింది.

## నా ఉద్దేశం అది కాదు.. క్షమాపణలు చెప్పిన రాయుడు!

భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు గురువారం సోషల్ మీడియాలో ట్రోల్‌కు గురయ్యాడు. భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత నేపథ్యంలో అంబటి రాయుడు ఆపరేషన్ సిందూర్ పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు అనిపించేలా ఒక పోస్ట్ చేశాడు. “కంటికి కన్ను మొత్తం ప్రపంచాన్ని అంధుడిని చేస్తుంది” అంటూ అంబటి రాయుడు పోస్ట్ చేశాడు. ఈ క్రమంలో రాయుడు చాలా విమర్శలను ఎదుర్కొంటున్నాడు. అంబటి రాయుడు ఇప్పుడు ఆ ట్వీట్‌ను తొలగించాడు.వివాదం తీవ్రమవుతున్న నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు తన ట్వీట్‌పై వివరణ ఇచ్చాడు. జనాలు తన మాటలను తప్పుగా అర్థం చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. సరిహద్దు పరిస్థితులపై తప్పుగా అర్థం చేసుకున్న వ్యాఖ్యల గురించి మరోసారి స్పష్టంగా చెప్పాడు. నాకు అలాంటి ఉద్దేశం లేదు.. నేను దానిని స్పష్టం చేయాలనుకుంటున్నానని వివరించాడు. ఈ సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా కఠినమైన చర్యలు తీసుకుంటున్న భారత ప్రభుత్వంతో తాను నిలబడతానని.. భారత సైన్యంతో దృఢంగా నిలిబడతానని అంబటి రాయుడు స్పష్టం చేశాడు. తోటి పౌరుల మనోభావాలను హృదయపూర్వకంగా గౌరవిస్తానన్నారు.సరిహద్దు పరిస్థితికి సంబంధించి తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలను స్పష్టం చేయాలనుకుంటున్నానని.. అది తప్పుగా అర్థం చేసుకున్నట్లు కనిపిస్తోందన్నాడు. అది తన ఉద్దేశం కాదని.. రికార్డును సరిదిద్దాలనుకుంటున్నానని అంబటి రాయుడు వివరించాడు.భారత్, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తత కొనసాగుతోంది. పాకిస్థాన్ సైన్యం పశ్చిమ సరిహద్దుపై దాడులు ప్రారంభించింది. భారత సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నారు. భారీ ఆయుధాలతో కాల్పులు జరిపారు. శ్రీనగర్ సహా అనేక చోట్ల వైమానిక చొరబాటుకు ప్రయత్నాలు జరిగాయి. భారత్ నుంచి తగిన సమాధానం లభిస్తోంది. భారత వైమానిక రక్షణ వ్యవస్థలు క్షిపణులను, డ్రోన్లను గాల్లోనే ధ్వంసం చేశాయి. అదే సమయంలో భారత్ వైమానిక ప్రయోగాలు మందుగుండు సామగ్రి, యుద్ధ విమానాల ద్వారా రఫీకి, మురిద్, చక్లాలా, రహీం యార్ ఖాన్, సుక్కూర్, చునియన్‌లలో ఉన్న పాకిస్థాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది.



## భారత్‌లో 2027 ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్..!




భారత క్రికెట్ నియంత్రణ మండలి 2025-2027 సైకిల్ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (చిఅ) ఫైనల్‌ను భారత్‌లోనే పరిశీలిస్తున్నది. డబ్ల్యూటీసీ తొలి ఎడిషన్ ఫైనల్ 2021లో సౌతాంప్టన్‌లో, రెండో ఎడిషన్ ఫైనల్ 2023లో ఓవల్‌లో జరిగింది. 2025 ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్ ఈ ఏడాది వచ్చే నెల లార్డ్స్‌లో జరుగనున్నది. గత నెలలో జింబాబ్వేలో జరిగిన ఐసీసీ చీఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ కమిటీలో చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో ఐపీఎల్ చైర్మన్ అరుణ్ దుమాల్ బీసీసీఐ తరఫున పాల్గొన్నారు. భారతదేశం రాబోయే డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకుంటే.. అభిమానులకు గొప్ప అవకాశం అవుతుందని, కానీ భారత్ ఫైనల్ ఆడకపోయినా చాలా మంది ఇతర రెండు అగ్ర జట్ల మధ్య జరిగే మ్యాచ్‌పై ఆసక్తి చూపుతారని భావిస్తున్నారు. భారత్ ఇప్పటి వరకు రెండుసార్లు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరింది.2021లో న్యూజిలాండ్ చేతిలో, 2023లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. భారత జట్టు ఈ ఎడిషన్‌లో 2025 సైకిల్ ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయింది. ఇదిలా ఉండగా.. స్వదేశంలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో ఓటమి తర్వాత ప్రపంచ చాంపియన్ షిప్ ఫైనల్ రేసు నుంచి టీమిండియా నిష్క్రమించింది. ఇదిలా ఉండగా.. ఇటీవల భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్‌ల నుంచి రిటైర్ అయ్యాడు. ఈ క్రమంలో టీమిండియా కొత్త కెప్టెన్.. టెస్ట్ ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌లోకి ప్రవేశించనుంది. యువ బ్యాటర్ శుభ్‌మాన్ గిల్ ప్రస్తుతం కెప్టెన్సీ రేసులో ముందున్నాడు. భారత జట్టు ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌తో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (చిఅ) 2025-27 సైకిల్‌ను మొదలుపెడుతుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ జూన్ 20 నుంచి లీడ్స్‌లో జరుగుతుంది. భారత్ చివరిసారిగా 2021-22లో ఇంగ్లాండ్‌లో పర్యటించింది.

# బంగాళదుంప తింటే బరువు పెరుగుతారా?. ఎలా తింటే మంచిది?



బంగాళదుంప గురించి చాలా మంది అనేక అపోహలు ఉన్నాయి. దీనిని తింటే బరువు పెరుగుతారా? ఎలా తీసుకోవాలి అనే సందేహాలు ఉన్నాయి. బంగాళదుంపలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండడం వల్ల దీనిని బరువు పెరిగే ఆహారంగా భావించడం సహజమే. అయితే, బంగాళదుంపను సరైన పద్ధతిలో, సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకుంటే ఇది ఆరోగ్యానికి హానికరం కాదు. బంగాళదుంపలోని పోషక విలువలు బంగాళదుంప పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్లు, విటమిన్ అ, పొటాషియం, విటమిన్ ః6, డైట్‌రీ ఫైబర్ వంటి పోషకాలు అందిస్తుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉండడం వల్ల, ఇది శరీరంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. కానీ బంగాళదుంపను పక్షవతంగా మరియు అదనపు ప్రాసెసింగ్ లేకుండా తీసుకుంటే, ఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారంగా మారుతుంది. “అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి.” బరువు పెరగడంలో బంగాళదుంప పాత్ర బంగాళదుంపలో అధిక కార్బోహైడ్రేట్లు ఉండటం వలన, ఎక్కువగా తీసుకుంటే అదనపు కేలరీలు శరీరంలో చేరి కొవ్వుగా మారే అవకాశం ఉంటుంది. దీని వల్ల, అధిక పరిమాణంలో తీసుకుంటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా వేయించిన బంగాళదుంపలు (ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్) అధిక నూనెతో తయారవుతాయి, ఇవి ఆరోగ్యానికి హానికరం. తగిన విధంగా ప్రాసెస్ చేయని బంగాళదుంపలు బరువు పెరిగేందుకు కారణం కావచ్చు. బంగాళదుంపను తగిన పద్ధతిలో తినడం వల్ల కలిగే ప్రయోజనాలు సరైన విధానంలో బంగాళదుంపలను ఉడకబెట్టిన పద్ధతిలో తీసుకుంటే, ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. తక్కువ పరిమాణంలో కార్బోహైడ్రేట్లను శరీరానికి అందించడంలో ఇది సహాయపడుతుంది. తక్కువ ప్రాసెసింగ్ ఉన్న బంగాళదుంపలు శరీరానికి తగిన శక్తిని ఇస్తాయి, అందువల్ల ఇది శక్తి వనరుగా ఉపయోగపడుతుంది. బరువు పెరగకుండా తినడం ఎలా? తక్కువ పరిమాణంలో తీసుకోవడం: అధిక పరిమాణంలో కాకుండా, తగిన పరిమాణంలోనే బంగాళదుంపలు తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు చేరకుండా ఉంటుంది. వేయించకుండా ఉడికించడం, ఆవిరిలో వేపడం: ఉడకబెట్టిన బంగాళదుంపలు తక్కువ కేలరీలు కలిగి ఉంటాయి. అవి నూనె, ఫ్యాట్‌ను తగ్గిస్తాయి, దీనివల్ల బరువు పెరగకుండా ఉంటుంది. సమతుల్య ఆహారంతో కలిపి తినడం: బంగాళదుంపలను ప్రోటీన్, ఇతర కూరగాయలతో కలిపి తింటే శరీరానికి పూర్తి పోషక విలువలు అందుతాయి. “ఉదయాన్నే ఈ శంఖు పుష్పాల టీ తాగితే చాలు అందంతో పాటు ఆరోగ్యం రెట్టింపు!” బంగాళదుంపను తీసుకోవడంలో జాగ్రత్తలు బంగాళదుంపను అధికంగా వేయించి లేదా జంక్ ఫుడ్ రూపంలో తీసుకోవడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఎక్కువ చక్కెర ఉన్నవారికి ఇది తక్కువ పరిమాణంలో తీసుకోవడం మంచిది, ఎందుకంటే ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉంటుంది. సరైన పద్ధతిలో బంగాళదుంపలను తక్కువ పరిమాణంలో తీసుకుంటే, బరువు పెరిగే సమస్య తలెత్తదు. బంగాళదుంపలను ఆరోగ్యకరంగా తీసుకోవడం వల్ల శక్తిని అందించడంలో సహాయపడుతుంది, బరువు పెరగకుండా శరీరాన్ని సమతుల్యంగా ఉంచుతుంది.

# ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!



ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం అనేది ఆరోగ్య పరిరక్షణలో ఒక చక్కని సహజ పద్ధతిగా పరిగణించబడుతోంది. కరివేపాకు అనేది భారతీయ వంటలలో కీలకంగా ఉపయోగించే పత్రి, కానీ దీని ఆరోగ్య ప్రయోజనాలు మరింత విశాలంగా ఉన్నాయి. ఇది విటమిన్ ం, విటమిన్ ః, విటమిన్ అ, విటమిన్ ఇ, మరియు ఐరన్ వంటి పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు కలుగుతాయి. 1. జీర్ణశక్తిని మెరుగుపరచడం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది మరియు కడుపులో మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, పౌష్టికాంశాలను శరీరానికి సులభంగా అందనివ్వడంలో సహాయపడుతుంది. “అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి.” 2. మధుమేహం నియంత్రణ కరివేపాకు మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. ఖాళీ కడుపుతో దీన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. కరివేపాకులో ఉండే యాంటీడయాబెటిక్ గుణాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రోజూ ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే, రక్తంలో గ్లూకోజ్ స్థాయి నిలకడగా ఉంటుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. 3. ఐరన్ లోపాన్ని తగ్గించడం కరివేపాకులో పుష్కలంగా ఐరన్ ఉంటుంది, ఇది రక్తహీనత (అనేమియా) సమస్యను తగ్గించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల శరీరంలో ఐరన్ పెరుగుతుంది, తద్వారా రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయి మెరుగుపడుతుంది. ముఖ్యంగా మహిళలకు ఇది చాలా ఉపయోగకరం, ఎందుకంటే వారిలో ఐరన్ లోపం ఎక్కువగా ఉంటుంది. 4. శరీరాన్ని డీటాక్స్ చేయడం కరివేపాకు డీటాక్స్ గుణాలు కలిగి ఉంది. ఖాళీ కడుపుతో దీనిని తింటే శరీరం నుండి హానికరమైన టాక్సిన్స్ తొలగిస్తాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది, అలాగే జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. ఇది శరీరాన్ని తేలికగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. “పచ్చిమాంసం ఫ్రిజ్ లో పెట్టి తర్వాత వండుకు తింటున్నారా? అయితే ఇది మీ కోసమే!” 5. చర్మ సౌందర్యం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. కరివేపాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ వంటి పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది చర్మంపై ఉన్న ముడతలు, మొటిమలు, ఇతర సమస్యలను తగ్గిస్తుంది. క్రమంగా తినడం వల్ల చర్మం నిగారింపుగా, అందంగా ఉంటుంది. 6. హృదయ ఆరోగ్యం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి, ఇవి హృదయానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకుంటాయి, తద్వారా రక్త ప్రసరణ సరిగా జరుగుతుంది. దీని వల్ల హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా కాపాడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకోవడం హృదయ ఆరోగ్యానికి ఉత్తమం. 7. కీళ్ళ నొప్పులు తగ్గడం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల కీళ్ళ నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకుంటే కీళ్ళ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ముఖ్యంగా వృద్ధులకు ఇది చాలా ఉపయోగకరం. “పచ్చి కొబ్బరి తింటున్నారా? పోషకవిలువలు, ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకోండి! “ 8. జుట్టు ఆరోగ్యం కరివేపాకు తినడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే బీటా-కెరోటిన్ , ప్రోటీన్లు జుట్టు వృద్ధిని ప్రోత్సహిస్తాయి, జుట్టు రాలడం తగ్గించి, జుట్టును బలపరుస్తాయి. జుట్టు కాంతివంతంగా ఉండడానికి ఇది సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా ఈ ప్రక్రియను రోజూ పాటించడం వల్ల శరీరం మొత్తం శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది.

# ఆవలింతలు ఎందుకు వస్తాయో తెలుసా..?



ఆవలింత సాధారణ చర్య, అయితే ఎక్కువగా ఆవలిస్తే ఆలోచించాల్సిన విషయమే. మీరు ఎక్కువగా ఆవలిస్తున్నారా? దానికి కారణాలు ఇక్కడ తెలుసుకోండి, నివారణ మార్గాలను చూడండి. ఆవలింతలు రావడానికి అనేక కారణాలు ఉండొచ్చు. కొన్ని సాధారణ కారణాలు ఇవే: సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల శరీరానికి అవసరమైన విశ్రాంతి లభించదు. దీంతో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. శారీరకంగా లేదా మానసికంగా చాలా అలసిపోవడం కూడా ఆవలింతలకు దారితీస్తుంది.ఏమీ చేయకుండా బోర్‌గా ఉంటే ఆవలింతలు రావచ్చు. “మహిళలు లోదుస్తులు వల్ల లాభనష్టాలు ఇవే..!” గదిలో గాలి సరిగా లేకపోతే లేదా ఎక్కువ సేపు ఒకే చోట కూర్చోవడం వల్ల ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల ఆవలింతలు వస్తాయి.కొన్ని రకాల మందులు, ముఖ్యంగా నిద్ర మందులు, ఆవలింతలను ప్రేరేపిస్తాయి.స్లీప్ అప్నియా, అలర్జీలు, ఆస్తమా వంటి ఆరోగ్య సమస్యలు కూడా ఆవలింతలకు కారణం కావచ్చు.పార్కిన్సన్స్, మల్టిపుల్ స్కెరోసిస్ వంటి మెదడుకు సంబంధించిన సమస్యలు ఉన్నవారిలో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి.ఆందోళన, ఒత్తిడి వంటి భావోద్వేగాలు కూడా ఆవలింతలను ప్రేరేపిస్తాయి. ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలి? పావుగంటలోనే మూడుసార్ల కంటే ఎక్కువగా ఆవలిస్తే ఆవలింతలతో పాటు వేరే ఆరోగ్య సమస్యలు కూడా ఉంటే ఆవలింతలు నిద్ర, పని లేదా రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తే ఆవలింతలను తగ్గించడానికి చిట్కాలు: సరిగ్గా నిద్రించండి. రోజూ వ్యాయామం చేయండి.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.తగినంత నీరు తాగండి.ఒత్తిడిని తగ్గించుకోండి.పరిసరాలను చల్లగా ఉంచండి.కాఫీ, టీ వంటి కాఫీన్ ఉన్న పానీయాలను తక్కువగా తాగండి. “ నత్తలు తింటే ఏమౌతుందో తెలుసా..?” కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । ముఖ్యమైన విషయం: ఆవలింతలు సాధారణంగా తీవ్రమైన సమస్య కాదు.

# పండ్లు తినడం మంచిదా? జ్యూస్ తాగడం మంచిదా?




పండ్లు తినడం మంచి ఆరోగ్యకరమైన అలవాటుగా పరిగణించబడుతుంది. పండ్లలోని పోషకాలు, విటమిన్లు, ఫైబర్, మరియు యాంటీఆక్సిడెంట్లు శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అయితే, పండ్లు తినడం మరియు వాటి జ్యూస్ తాగడం మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. రెండింటి వల్ల కలిగే ప్రయోజనాలు, లోపాలు గురించి తెలుసుకుంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యకరమైన ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఫైబర్ అధికంగా ఉండటం: పండ్లలో సహజసిద్ధంగా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది మరియు ప్రాసెస్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. ఫైబర్ హృదయ ఆరోగ్యానికి మంచిది , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. “సీతాఫలం ఆకులు కన్పిస్తే ఇంట్లో తెచ్చిపెట్టుకోండి.. ఎందుకంటే?” మధుమేహం ఉన్నవారికి మంచిది: పండ్లలోని చక్కెర సహజమైనది కాబట్టి, ఇది నెమ్మదిగా శరీరంలో శోషితమవుతుంది. దీని వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా నియంత్రించబడతాయి, ఇది మధుమేహం ఉన్నవారికి మంచి పరిష్కారం. యాంటీఆక్సిడెంట్లు అధికం: పండ్లలో విటమిన్ అ, విటమిన్ ం, ఇతర యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి, శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. డీహైడ్రేషన్ నుంచి రక్షించడం: పండ్లు సహజంగా నీటిని కలిగి ఉంటాయి, శరీరాన్ని ఆహ్లాదంగా ఉంచడంలో సహాయపడతాయి. కొన్ని పండ్లలో 80-90% నీటి శాతం ఉండటం వల్ల దాహం తీర్చడంలో, డీహైడ్రేషన్ నుంచి రక్షించడంలో సహాయపడతాయి. “రోజూ ఈ ఒక్క పండు తింటే చాలు రక్తపోటు రమ్మన్నా రాదు!” జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు శరీరానికి తక్షణ శక్తి : జ్యూస్ త్రాగడం ద్వారా శరీరానికి వెంటనే గ్లూకోజ్ అందుతుంది, ఇది తక్షణ శక్తిని అందించడానికి ఉపయోగపడుతుంది. క్రీడాకారులు లేదా శరీర శ్రమ చేసే వారికి ఇది ఒక శక్తి వనరుగా పనిచేస్తుంది. : కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । బీ వెయిట్ మేనేజ్‌మెంట్: కొంతమంది మద్యం, మోటు పదార్థాలను తగ్గించడానికి జ్యూస్ తీసుకోవడం వల్ల శరీరానికి తేలిక ఉంటుంది. పండ్లు తినడానికి సమయం లేకపోతే, జ్యూస్ త్రాగడం వేగంగా శక్తి ఇవ్వవచ్చు. వివిధ పండ్ల మిశ్రమం: పండ్లను మిక్స్ చేసి జ్యూస్ రూపంలో త్రాగడం ద్వారా వేర్వేరు పండ్లలోని పోషకాలను ఒకేసారి తీసుకోవచ్చు. ఈ పండ్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి!!” తేడాలు - లోపాలు ఫైబర్ లోపం: పండ్లను తినేటప్పుడు అందే ఫైబర్, జ్యూస్ తీసుకోవడం ద్వారా అందదు. జ్యూస్ త్రాగేటప్పుడు ఫైబర్ తొలగిపోతుంది, ఇది జీర్ణ ప్రక్రియలో కొంత నెమ్మదింపుగా ఉంటుంది. చక్కెర అధిక శాతం: జ్యూస్ తీసుకోవడం వల్ల పండ్లలోని సహజ చక్కెర నేరుగా శరీరానికి అందుతుంది. ఇది శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను త్వరగా పెంచుతుంది, ఇది మధుమేహం ఉన్నవారికి, లేదా అధిక బరువు ఉన్నవారికి నష్టం కలిగిస్తుంది. తక్కువ తృప్తి: పండ్లను తిన్నప్పుడు తృప్తి త్వరగా కలుగుతుంది, కానీ జ్యూస్ త్రాగినప్పుడు ఈ తృప్తి ఉండదు. దీనివల్ల ఎక్కువ మోతాదులో జ్యూస్ త్రాగి అదనపు క్యాలరీలు తీసుకునే అవకాశం ఉంటుంది. కృత్రిమ పదార్థాల మిశ్రమం: మార్కెట్లో లభించే పండ్ల రసాల్లో రసాయనాలు, కృత్రిమ చక్కెరలు కలపడం వల్ల అవి ఆరోగ్యానికి మంచి ఎంపిక కాకపోవచ్చు. ఇలాంటి వాటిలో ఆరోగ్యకరమైన పోషకాలు తగ్గిపోతాయి. పండ్లను సహజసిద్ధంగా తినడం చాలా మంచిది, ఎందుకంటే ఫైబర్ సహా ఇతర పోషకాలు పొందవచ్చు. జ్యూస్ త్రాగడం కూడా మంచిదే కానీ, అది ఎక్కువ చక్కెర తీసుకోకూడదని జాగ్రత్తగా చూసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కాపాడుకునేందుకు రోజుకు కొన్ని పండ్లను తినడం ఉత్తమ ఎంపిక.

# రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాస్తే మంచిదేనా?


రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం అనేది చాలా మంది పాటించే సంప్రదాయం. దీని వల్ల జుట్టు ఆరోగ్యానికి కొంత మేలు జరుగుతుందని విశ్వసిస్తారు. అయితే, ఇది ప్రతి ఒక్కరికీ సరిపోదు, ఎందుకంటే జుట్టు రకం, ఆరోగ్య పరిస్థితి, తల చర్మం రకాన్ని బట్టి ఆయిల్ రాయడం మంచిదా లేదా అనేది మారుతుంటుంది. ఇది మంచి ఫలితాలను ఇవ్వాలంటే కొన్ని ముఖ్యమైన విషయాలను గమనించాలి. రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు: జుట్టుకు పోషణ: ఆయిల్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్, ఫ్యాటీ యాసిడ్స్ జుట్టు వేర్లను బలపరుస్తాయి. తల చర్మంలో లోతుగా చేరి పోషణ ఇస్తుంది. ఉదాహరణకు, కొబ్బరి నూనె, ఆముదం నూనె వంటి వాటిలో విటమిన్ ఇ, లౌరిక్ యాసిడ్ వంటి పోషకాలు ఉండడం వల్ల జుట్టు కుదుళ్ళు బలపడతాయి. “ బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా..?” జుట్టు పెరుగుదల: తల చర్మానికి తగిన ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, ఇది జుట్టు కుదుళ్ళను ఉత్తేజపరచి జుట్టు పెరుగుదలను సులభతరం చేస్తుంది. చుండ్రు సమస్యల నివారణ: నీలగిరి, టీ ట్రీ ఆయిల్‌లలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు చుండ్రు, తల చర్మ సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రంతా ఈ ఆయిల్ తల చర్మంలో ఉండడం వల్ల ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయి. జుట్టు తేమను నిలుపుకోవడం: రాత్రిపూట ఆయిల్ రాస్తే జుట్టులో తేమ నిలుపుకుంటుంది. పొడిగా ఉన్న చర్మం ఉన్నవారు ఈ పద్ధతిని పాటించడం వల్ల తల చర్మం పొడిబారకుండా ఉంటుంది. “జుట్టు రాలుతుందని చింతించవద్దు.. ఈ సింపుల్ ట్రిక్స్‌తో నివారించుకోండి.” జుట్టుకు రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే సమస్యలు: అతి తేలికపాటి తల చర్మం: కొంతమందికి చర్మం ఎక్కువ సెన్సిటివ్‌గా ఉండడం వల్ల రాత్రంతా ఆయిల్ పెట్టుకుని ఉండటం వల్ల పొల్లు, మొటిమలు వస్తాయి. ఈ పరిస్థితుల్లో ఆయిల్ రాయడం అంత మంచిది



కాదు. జుట్టు రేచేతనంతో సమస్య: కొంతమంది వ్యక్తులు నిద్రలో తరచూ పక్కన తిరుగుతారు. ఇది ఉండే తల చర్మం లేదా బెడ్డు మీద జుట్టు రేచేయడం జరిగి, తల చర్మానికి ఇబ్బంది కలిగించే అవకాశముంది. తల చర్మం తక్కువ శుభ్రంగా ఉండడం: కొన్ని రకాల తల చర్మం సాధారణంగా తేమ ఎక్కువగా ఉంచుతుంది. దీనికి ఆయిల్ రాస్తే పొటాషియం, పొల్లు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. “జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే ఆయుర్వేద మూలికలు ఇవే!.. ఇంట్లోనే ఇలా ట్రై చేయండి” ఆయిల్ రాయడంలో పాటించాల్సిన జాగ్రత్తలు: తగిన నూనెను ఎంపిక చేసుకోండి: మీ తల చర్మం రకం, జుట్టు అవసరాలు చూసుకుని ఆయిల్ ఎంచుకోవడం మంచిది. కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె వంటి నూనెలు ఎక్కువ మందికి ఉపయోగపడతాయి. పరిమిత మోతాదులో రాయడం: ఎక్కువ మోతాదులో కాకుండా తగిన పరిమాణంలో మాత్రమే ఆయిల్ రాయడం మంచిది. ఎక్కువ ఆయిల్ రాస్తే తల చర్మం, జుట్టు బరువుగా అనిపిస్తుంది. అదే రోజున కడగడం: రాత్రి ఆయిల్ రాసుకున్న తర్వాత మరుసటి రోజు తేలికగా ఒక స్నానం చేసి, ఆరిపోవటానికి వీలుగా శుభ్రం చేసుకోవాలి. మరుసటి రోజున స్నానం చేయకపోతే తల చర్మంలో మురికి పేరుకునే ప్రమాదం ఉంటుంది. రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం, మంచి తల చర్మం కలిగినవారికి, జుట్టు పొడిగా ఉండే వారికి మంచి పరిష్కారంగా ఉంటుంది. అయితే, ప్రతి ఒక్కరికి రాత్రిపూట ఆయిల్ రాయడం అనేది అనువైనది కాదని గుర్తుంచుకోవాలి





# శ్రీకాంత్ ‘ఆచార్య’.. ఆ కథేంటి? ‘



‘ ఆచార్య‘ అనగానే చిరంజీవి, రామ్ చరణ్ కాంబినేషన్ లో వచ్చిన డిజాస్టర్ మూవీనే గుర్తుకు వస్తుంది. కొరటాల శివ డైరెక్ట్ చేసిన ఈ యాక్షన్ డ్రామా భారీ అంచనాల నడుమ 2022లో విడుదలై ఘోరమైన విమర్శలను మూటగట్టుకుంది. బడ్జెట్ లో కనీసం నగం వసూళ్లను కూడా రాబట్టలేకపోయింది. ఈ మెగా ఆచార్య గురించి పక్కన పెడితే.. గతంలో శ్రీకాంత్ హీరోగా ఒక ‘ ఆచార్య‘ పట్టాలెక్కిందన్న విషయం మీకు తెలుసా? 2013లో జరిగిన సంగతిది.. రక్ష సినిమా ఫేమ్ వంశీకృష్ణ ఆకెళ్ల దర్శకత్వంలో శ్రీకాంత్ హీరోగా ఆచార్య పేరుతో ఓ సినిమా ప్రకటించబడింది. లేపాక్షి బ్యానర్ పై గురురాజ్ ఈ సినిమాను నిర్మించేందుకు ముందుకు వచ్చారు. సినిమాను అనౌన్స్ చేయడమే కాదు.. ఓపెనింగ్ కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. లాంఛింగ్ ఈవెంట్ లో శ్రీకాంత్ పై క్లాప్ కొట్టారు సునీల్. హైదరాబాద్ లోనే ఆచార్య సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. లవ్ స్టోరీ నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించాలని ప్లాన్ చేశారు. అందుకు తగ్గట్లే ‘ వార్నింగ్: లవ్ ఈజ్ ఇంజూరియస్ టు యూత్‘ అనే ఇంట్రెస్టింగ్ ట్యాగ్ లైన్ ను సినిమాకు పెట్టారు. అయితే ఏమైందో ఏమో గానీ.. ఫస్ట్ షెడ్యూల్ ముగిశాక ఆచార్య ఆగిపోయింది. ఆ తర్వాత ఎవరూ ఈ మూవీని రిస్టార్ట్ చేసే ప్రయత్నం చేయలేదు సరికదా దాని వొంక కూడా చూడలేదు. ఆర్థిక ఇబ్బందుల వల్లనో లేక మరే ఇతర కారణం వల్లనో శ్రీకాంత్ ఆచార్య ఆరంభంలోని అటకెక్కింది.కాగా, హీరోగా ఫేడౌట్ అయ్యాక శ్రీకాంత్ సహాయక నటుడిగా మారిన సంగతి తెలిసిందే. సౌత్ భాషా చిత్రాల్లో బలమైన క్యారెక్టర్ రోల్స్ పోషించడమే కాకుండా అవకాశం వచ్చినప్పుడల్లా ప్రతినాయకుడిగానూ శ్రీకాంత్ అలరిస్తున్నారు. మరోవైపు ట్రెండ్ ను ఫాలో అవుతూ వెబ్ సిరీస్‌లలో కూడా యాక్ట్ చేస్తున్నారు. ఈ ఏడాది తెలుగులో ‘ గేమ్ ఛేంజర్‘, ‘ అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి‘ వంటి చిత్రాల్లో శ్రీకాంత్ కనిపించారు.

# బేబమ్మ తెలుగు ప్రేమ.. సక్సెస్ కోసం పాట్లు..!


ఉప్పెన సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ కృతి శెట్టి. ఆ సినిమాలో బేబమ్మ గా అమ్మడు సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. సినిమా రిలీజై సెన్సేషనల్ హిట్ కాగా కృతి ఎక్కడ కనిపించినా సరే బేబమ్మ అనే పిలిచారు. ఉప్పెన క్రేజ్ తో వరుస ఛాన్స్ లు రావడం వాటిలో హిట్లు ఫ్లాపులు పడటం జరిగింది. ఐతే అరడజను సినిమాలు చేశాక కృతి చేసిన సినిమాల్లో సక్సెస్ ల కన్నా ఫెయిల్యూర్స్ ఎక్కువ ఉన్నాయి. అందుకే అమ్మడికి కెరీర్ విషయంలో టెన్షన్ పట్టుకుంది. తెలుగులో లాస్ట్ ఇయర్ చివరగా శర్వానంద్ తో మనమే సినిమా చేసింది కృతి శెట్టి. ఆ సినిమా కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అందుకే మరో ఛాన్స్ అందుకోలేదు. ఈ గ్యాప్ లో తమిళ్ లో రెండు సినిమాల ఆఫర్ అందుకుంది కృతి శెట్టి. జీనీ, ఎల్.ఐ.కె సినిమాల్లో నటిస్తున్న కృతి ఆ ప్రాజెక్ట్ ల మీద చాలా హోప్స్ పెట్టుకుంది. తెలుగులో మరో ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్న కృతి శెట్టి ఆ అవకాశం వచ్చే లోగా తెలుగు మీద ప్రేమ చూపించాలని ఫిక్స్ అయ్యింది. అందుకే తెలుగు లెర్నింగ్ నేర్చుకుంటుంది కృతి శెట్టి. ఈమధ్య హీరోయిన్స్ అంతా కూడా తమ డబ్బింగ్ తామే చెప్పుకుంటున్నారు. తెలుగు భాష మీద పట్టు ఉంటే కచ్చితంగా అది ఇంకాస్త ఈజీ అవుతుంది. అందుకే కృతి శెట్టి కూడా తెలుగు భాష నేర్చుకుంటుందట. సొంత డబ్బింగ్ లో చిన్న చిన్న పొరపాట్లు కూడా చేయకుండా ఉండేందుకు ఇంకా చెప్పే డైలాగ్ యొక్క ఫీలింగ్ ని అర్థం చేసుకునేందుకు ఇది ఉ



పయోగపడుతుంది. అంతేకాదు అసలు తెలుగు వచ్చి నటిస్తే యాక్టింగ్ కి కూడా ఎంతో హెల్ప్ అవుతుంది. బేబమ్మ వేసిన ఈ స్టెప్ ఆమె కెరీర్ కి నిజంగానే ప్లస్ అయ్యే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. కృతి శెట్టి కి మరో సూపర్ హిట్ పడితే కానీ ఆమె మళ్లీ తిరిగి ఫాంలోకి వచ్చే ఛాన్స్ కనిపించట్లేదు. హిట్టు కాదు కనీసం ఒక సినిమా ఆఫర్ కూడా ఆమెకు రావట్లేదని టాక్. తెలుగులో అవకాశాలు రాకపోయినా వెయిట్ చేసినా మంచి ఆఫర్ కొట్టేయాలని ఫిక్స్ అయ్యింది అమ్మడు. మరి బేబమ్మ ఈ ప్రయత్నాలు ఎంతవరకు సక్సెస్ అవుతాయన్నది చూడాలి.

# నిధి కోసం ఫ్యాన్స్ వెయిటింగ్..!

అందానికి అందం ఉండి ఆల్రెడీ ఆడియన్స్ మనసు గెలిచినా కూడా కెరీర్ విషయంలో నిధి అగర్వాల్ వెనుకబడి ఉంది. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న ఈ భామ అంతకుముందు మిస్టర్ మజ్ను, సవ్యసాచి చేసినా రాని పాపులారిటీ ఒక్క ఇస్మార్ట్ శంకర్ తో తెచ్చుకుంది. ఇక ఇస్మార్ట్ శంకర్ తర్వాత కూడా కెరీర్ ఒక రేంజ్ లో దూసుకెళ్తుందని అనుకోగా ఆశించిన స్థాయిలో వెళ్లలేదు. ముఖ్యంగా అమ్మడు తీసుకుంటున్న గ్యాప్ ఆడియన్స్ నుంచి ఆమెను దూరం చేస్తుంది. ఇస్మార్ట్ శంకర్ తర్వాత 2022 లో అంటే 3 ఏళ్లు గ్యాప్ తీసుకుని గల్లా అశోక్ తో హీరో సినిమా చేసింది నిధి అగర్వాల్. ఆ గ్యాప్ లో తమిళ్ లో ఈశ్వరన్, భూమి సినిమాలు చేసింది. కోలీవుడ్ లో ఈశ్వరన్ హిట్ అందుకోగా అమ్మడి కోసం అక్కడ గుడి కూడా కట్టే రేంజ్ కి వెళ్లింది. అంతేకాదు నిధి కి అక్కడ అభిమాన సంఘాలు ఏర్పడి ఆమె పుట్టినరోజు మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. తెలుగు విషయానికి వస్తే మళ్లీ 3 ఏళ్ల తర్వాత హరి హర వీరమల్లు, రాజా సాబ్ సినిమాలతో వస్తుంది నిధి అగర్వాల్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో వీరమల్లు సినిమా గత 4 ఏళ్లుగా జరుగుతూనే ఉంది. ఐతే ఈమధ్యనే ఆ సినిమా మొదటి భాగానికి సంబంధించిన అన్ని పనులు పూర్తి చేశారట. జూన్ రెండో వారం రిలీజ్ ఉంటుందని టాక్. ఈ సినిమాలో నిధి హీరోయిన్ గా నటిస్తుంది. పవర్ స్టార్ సినిమాలో ఛాన్స్ అంటే అది మాములు విషయం కాదు.



మరోపక్క రాజా సాబ్ లో కూడా నిధి సర్ ప్రైజ్ చేస్తుంది. ఆఫ్టర్ గ్యాప్ నిధి ఈ రెండు సినిమాలతో మళ్లీ తన ఫ్యాన్స్ ని మెస్మరైజ్ చేయాలని చూస్తుంది. నిధి ఫ్యాన్స్ కూడా అందుకే వెయిట్ చేస్తూ ఉన్నారు. రాబోతున్న రెండు సినిమాల్లో నిధి ఖాతాలో ఏ ఒక్కటి హిట్ పడినా టాలీవుడ్ లో అమ్మడు మళ్లీ బిజీ అయ్యే ఛాన్స్ ఉంటుంది. తెలుగులో ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల హంగామా నడుస్తుండగా నిధి కూడా అలాంటి ఒక ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నట్టు తెలుస్తుంది. స్టార్ మెటీరియల్ అయిన నిధి ఇలా సైలెంట్ అవ్వడం ఆమె ఫ్యాన్స్ కి నచ్చట్లేదు. అందుకే అమ్మడు కెరీర్ లో దూకుడు చూపిస్తే ఆమెకు సపోర్ట్ గా ఉండాలని చూస్తున్నారు.

# నటిగా ఫెయిలతే త్రిష సైకాలజిస్ట్!

అందాల త్రిష సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వరసగా సీనియర్ హీరోలతో ఛాన్సులందుకుంటూ బిజీగా ఉంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తైన సినిమాలు కొన్ని అయితే కమిట్ అయిన చిత్రాలు మరికొన్ని. ఇవన్నీ సక్సెస్ అయితే త్రిష కెరీర్ కి ఇంకొన్నాళ్లు తిరుగుడదు. వయసుతో సంబంధం లేకుండా కొత్త అవకాశాలు అందుకోల్గుతుంది. నటిగా ఇప్పటికే చాలా సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో సుదీర్ఘ అనుభవం సంపాదించింది. త్రిషకు తీరని డ్రీమ్ రోల్స్ ఏవైనా ఉన్నాయా? అంటే ప్రిన్సెస్ తరహా పాత్రలు ఒక్కటే మిగిలి ఉన్నాయి. అలాగే లేడీ ఓరియేంటెడ్ నాయికగానూ ప్రూవ్ చేసుకోలేకపోయింది మినహా దాదాపు అన్ని రకాల పాత్రలు పోషించింది. ఇదంతా ఒకే ఒకవేళ త్రిష నటి అవ్వక పోయి ఉంటే? ఇంకే రంగంలో ఉండేది? అన్న ప్రశ్న ఆమె ముందుకెళ్లింది. దీనికి అమ్మడు ఏమని బధులిచ్చిందో తెలుసా? మంచి సైకాలజిస్ట్ ను అయ్యేదాన్ని అని తెలిపింది. నటనకంటే ముందే సైకాలజిస్ట్ అవ్వాలనుకుందిట. ఆ రకమైన చదువులు పూర్తి చేసిందిట. అదే సమ యంలో అందాల పోటీల్లో కూడా పాల్గొనడంతో అక్కడ సక్సెస్ అవ్వడంతో యాడ్స్ లో నటించే ఛాన్సులు రావడం... అదే సమయంలో సినిమాకి అవకాశం రావడంతో జీవితం కొత్త టర్నింగ్ తీసుకుందని తెలి పింది. త్రిష ‘నీ మనసు నాకు తెలుసు‘ అనే తెలుగు చిత్రంతోనే ఇక్కడ కెరీర్ ప్రారంభించింది.





# నా పిల్లలు ప్రేమను ‘సంపాదించుకోవాలి‘ అనుకోకూడదు: ఇలియానా

టాలీవుడ్ లో అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగిన ఇలియానా బాలీవుడ్ డ్రీమ్స్ తో ముంబైకి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. కానీ అక్కడ ఆశించిన స్థాయికి చేరుకోవడంలో విఫలమైంది. దానికి కారణాలు ఏవైనా కానీ, గోవా బ్యూటీ ఇటీవల సినిమాలను తగ్గించుకుని, పూర్తిగా వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించింది. ఇలియానా ఈ ఏడాది ఫిబ్రవరిలో రెండో గర్భధారణకు సంబంధించి అధికారికంగా ప్రకటించింది. త్వరలోనే రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్నానని తెలిపింది. ఇలాంటి సమయంలో తల్లిదండ్రులు పిల్లల్ని ఎలా పెంచాలి? అనే అంశంపై ఇలియానా మాట్లాడింది. సోషల్ మీడియాలో ఒక అభిమాని ఇలియానాను ఇలా ప్రశ్నించారు. పిల్లలు దయలేని క్రూరుల్లా దుష్టుల్లా స్వార్థపూరితంగా పెరగకూడదంటే తల్లిగా ఏం చేయాలి? నిజమైన ప్రేమ అంటే ఏమిటి? అని అడిగారు. ఈ ప్రశ్నకు స్పందించిన ఇలియానా.. పిల్లల్ని ప్రేమ “సంపాదించుకోవాలి“ అనే విధంగా పెంచను! అని సమాధానమిచ్చింది. నేను అనుభవించిన అత్యంత చెత్త అనుభూతి అది! అని కూడా ఇలియానా వ్యాఖ్యానించింది. ప్రేమ స్వతహాగా ఉండాలి. అది సంపాదించుకుంటే వచ్చేది కాదు! గౌరవం ఆనందంలా ప్రేమ కూడా సహజంగా వచ్చేది! అని ఇలియానా వివరించింది. నా పిల్లలు నా ప్రేమను “సంపాదించుకోవాలి“ అని ఎప్పుడూ భావించకూడదని కోరుకుంటున్నాను. అది నేను అనుభవించిన అత్యంత చెత్త అనుభూతి. ‘ప్రేమ సరిపోలేదు‘ అనే భావన అస్సలు వారికి రాకూడదు. నేను సంతోషంగా, ఆరోగ్యంగా జీవించే దయగల పిల్లలను పెంచాలనుకుంటున్నాను. అందరు తల్లిదండ్రులు అలానే భావిస్తారని నేను అనుకుంటున్నాను. పిల్లలు ఎంతగా ప్రేమించబడుతున్నారో తెలుసుకోవడానికి నేను నా వంతు కృషి చేస్తాను.. అని ఇలియానా అంది. సహజసిద్ధమైన తల్లి ప్రేమ, ఎమోషన్స్ ని తాను ఇష్టపడతానని ఇలియానా చెప్పకనే చెప్పింది. అయితే ప్రేమను “సంపాదించుకోవాలి“ అనేది చెత్త అనుభవం అని ఇలియానా వ్యాఖ్యానించడానికి కారణాలను అభిమానులు ఊహిస్తున్నారు. ఇలియానా స్పందన చూశాక.. ఫోటోగ్రాఫర్ ఆండ్రూ నీబోన్ ప్రేమ పేరుతో మోసం చేసిన విషయాన్ని ఇలియానా ఇంకా మర్చిపోలేదని కొందరు అభిమానులు గుర్తు చేస్తున్నారు.ఇలియానా 2021లో విదేశీ ప్రియుడు మైఖేల్ ని పెళ్లాడిన సంగతి తెలిసిందే. కానీ ఈ జంట ప్రేమాయణాన్ని చాలా కాలం రహస్యంగా దాచి ఉంచింది. వీరికి కోవా ఫోనిక్స్ డోలన్ అనే కుమారుడు ఉన్నాడు. ఇటీవల రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్నానని ప్రకటించిన ఇలియానా పూర్తిగా వ్యక్తిగత జీవితంపైనే దృష్టి సారించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇలియానా చివరిసారిగా శిర్షా గుహ ఠాకుర్ దర్శకత్వం వహించిన రొమాంటిక్ కామెడీ ‘దో ఔర్ దో ప్యార్‘లో కనిపించింది. ఈ చిత్రంలో విద్యాబాలన్, ప్రతీక్ గాంధీ తదితరులు నటించారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**